

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

గురువారం 05- 06 - 2025

4 పేజీలు



# నిడదవోలులో రూ.37.69 కోట్లతో 139.8 కి.మీల రోడ్ల మరమ్మత్తులు

- మంత్రి దుర్గేష్
- వైసీపీ హయాంలో గజానికో గుంత..అడుగుకో మడుగు – నాడు రోడ్లన్నీ అధ్వాన్నం ..ప్రయాణం భయానకం
- ఐదేళ్ల గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన రహదారులు, సర్వం కోల్పోయిన ప్రజానీకం, హూనమైన ఒళ్లు
- కూటమి ప్రభుత్వంలో అందమైన రోడ్లు.. సాఫీగా ప్రయాణం..
- ఎన్డీయే పాలనలో బాగుపడ్డ రోడ్లు, భద్రంగా ప్రయాణాలు
- చురుగ్గా నిడదవోలు- నరసాపురం (మార్టేరు – ప్రక్కిలంక) ఆర్ అండ్ బి రహదారి పనులు..మరిన్ని రోడ్లకు ప్రతిపాదనలు
- ఇంకా రోడ్లపై విషం గక్కుతున్న కొన్ని మాధ్యమాలు..గత ఐదేళ్ల పాలనను గుర్తు తెచ్చుకోవాలని మంత్రి దుర్గేష్ హితవు



**నిడదవోలు జూన్ 4 మనం న్యూస్** : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిడదవోలు నియోజకవర్గంలో అడుగడుగునా గుంతలు, క్షణక్షణం భయంతో బెంబేలెత్తిన వాహనదారులకు భరోసానిస్తూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నియోజకవర్గంలో రూ.37.69 కోట్లతో 139.8 కి.మీల రహదారుల మరమ్మత్తులు జరిగాయి. ఈ విషయాన్ని మంత్రి దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలో 26.5 కి.మీల నిడదవోలు- నరసాపురం (మార్టేరు – ప్రక్కిలంక) ఆర్ అండ్ బీ రహదారి ఉండగా జనవరిలోనే కాపవరం- కానూరు వరకు 10 కి.మీల రోడ్లకు మరమ్మత్తులు జరిగాయన్నారు. ఎక్కువగా దెబ్బతిన మరో 2.2 కి.మీల రోడ్ల మరమ్మత్తులకు రూ.3 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలుస్తున్నామన్నారు. అంతేగాక పెరవలి – కానూరు (మార్టేరు – ప్రక్రిలంక) మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని, అక్కడక్కడా గుంతల పూడ్చివేత కార్యక్రమం ఇంకా కొనసాగుతోందని ఈ క్రమంలో కొందరు పనిగట్టుకొని వివిధ మాధ్యమాల ద్వారా పాత ఫోటోలతో రోడ్లపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరికాదన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వానికి తాము రూ.105 కోట్లకు ప్రతిపాదనలు పంపించామని, నెలాఖరుకి ఒక్కొక్కటిగా నిర్మాణం పూర్తి చేసుకుంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే పెరవలి నుండి ఉసులుమర్రు వరకు గోతులు పూడ్చామని, కానూరు – ఉసులుమర్రు, కానూరు – కలపర్రు మధ్య పనులు జరుగుతున్నాయని తెలిపారు.ప్రధానంగా 5 రహదారుల్లో మరమ్మతులకు పనులు ప్రతిపాదన దశలో ఉన్నాయని, 4 రహదారుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి దుర్గేష్ వివరించారు. మంత్రి ఆదేశాలతో పలు రోడ్లకు నిధులు మంజూరు కాగా వాటితో గుంతల పూడ్చివేత కార్యక్రమం శరవేగంగా చేస్తున్నామని అధికారులు సైతం చెబుతున్నారు. రహదారులు అభివృద్ధికి చిహ్నాలు అని విశ్వసించామని ఈ క్రమంలో ఇప్పటికే నియోజకవర్గంలో రూ.52.09 కోట్ల అంచనా వ్యయంతో ఆర్ అండ్ బీ రోడ్లకు మరమ్మత్తులు, నిర్మాణాలు చేపట్టగా రూ.37.69 కోట్లతో 139.8 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా రూ.2.89 కోట్లతో 88.7 కి.మీల మేర రహదారులపై మరమ్మత్తుల్లో భాగంగా గుంతలు పూడ్చివేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 14.9 కి.మీల మేర రాష్ట్ర రహదారికి సంబంధించి రూ.7.20 కోట్లు మంజూరుకాగా పనులు జరుగుతున్నాయన్నారు. నాబార్డు క్రింద 12.5 కి.మీలకి రూ.5.1 కోట్లు మంజూరుకాగా ఆ పనులు దాదాపు పూర్తికావచ్చాయన్నారు. ఎక్కువగా దెబ్బతిన్న రోడ్లను అందంగా మల్చేందుకు రూ. 6.40 కోట్లతో 23 కి.మీల మేర పనులు చేపట్టామని అందులో రూ. 3.90 కోట్ల విలువైన రోడ్లు పూర్తయ్యాయని, ఇంకా 1.80 కోట్ల విలువైన సీసీ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.ఇవి గాక రూ.24.27 కోట్లతో మొత్తం 34.93 కి.మీల పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని అందులో భాగంగా రూ.10.82 కోట్ల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా 20.19 కి.మీలు, ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్డు ప్రాజెక్టు (ఏపీఆర్ఆర్ పీ) ద్వారా రూ.9.28 కోట్లతో 8.12 కి.మీలు, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన (పీఎంజీఎస్ వై) ద్వారా రూ.4.17 కోట్లతో 6.62 కి.మీల రహదారులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో నిడదవోలు రూరల్, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లోని దాదాపు 40 గ్రామాల్లో స్వయంగా పర్యటించామని, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శంకుస్థాపన చేసిన 50 అభివృద్ధి పనుల్లో చాలా వరకు పూర్తయ్యాయని, మిగిలిన పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. నిడదవోలు పట్టణంలో ఆర్వోబీకి రూ.95 కోట్లు మంజూరు కాగా అందులో రూ.50 కోట్లతో అప్రోచ్ రోడ్ల నిర్మాణం మరియు ఇతర పనులు 50 శాతంకు పైగా పూర్తి చేశామని, మిగిలిన పనులు త్వరిగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సకాలంలో మరమ్మత్తులు, పునరుద్ధరణ చేయకపోవడం వల్ల గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్లన్నీ అధ్యాన్నంగా ఉండి నరకప్రాయంగా మారిన నేపథ్యంలో, వ్యవస్థలన్నీ అస్తవ్యస్థంగా ఉన్న తరుణంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లన్నీ అందంగా వేశామని ప్రయాణీకుల రాకపోకలకు మార్గం సుగమం చేశామన్నారు. గుంతలమయమైన రోడ్లలో నడుం విరగ్గొట్టుకుంటూ కదుపుల ప్రయాణాలతో, ప్రాణ సంకటంగా మారిన పరిస్థితిని అర్థం చేసుకొని వాహనదారులు పడిన కష్టాలకు చెక్ పెట్టామని, ఇప్పటికే చాలా చోట్ల తాత్కాలిక మరమ్మత్తులు చేశామన్నారు. తట్టెడు మట్టి కూడా వేయని దుస్థితి నుండి తళతళలాడే రోడ్లను వేస్తున్నామన్నారు. వైసీపీ విధ్వంసక పాలనలో నిలిచిపోయిన ఎన్నో అభివృద్ధి పనులకు మళ్లీ మోక్షం కల్పించామని, జగన్ ఏలుబడిలో ఆగిన ఎన్నో పనులు ఇప్పుడు పట్టాలపైకి తెచ్చామన్నారు..అర్ధాంతరంగా ఆగిపోయిన రహదారులను, అసంపూర్తిగా వదిలేసిన కాలువలు, వంతెన నిర్మాణాలను పూర్తి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రోడ్ల రూపురేఖలు మారాయని, ఇంకా మారుతాయని తెలిపారు. ఐదేళ్లలో గత ప్రభుత్వం వేయలేని రోడ్లను ఏడాది కాలంలో వేసి చూపించామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. నింగిలో ప్రయాణించే నాటి సీఎంకు నేల కష్టాలేం తెలుస్తాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఆరోపించారు.



## జూన్ 4వ తేదీ అభివృద్ధికి పట్టం కట్టిన రోజు

### మాజీ ఎంపీ చేగుండు వెంకట హరి రామ జోగయ్య

**పాలకొల్లు, జూన్ 4,మనం ప్రతి నిధి ::** జూన్ 4వ తేదీని కూటమి ప్రభుత్వం ఎన్నిక అవడం ద్వారా ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టిన రోజుగా మాజీ ఎంపీ మంత్రి చేగొండి వెంకట హరి రామ జోగయ్య అభివర్ణించారు. ఈ మేరకు ఆయన బుధవారం విడుదల చేశారు. ఏపీ ప్రజలు ఊపిరి పీల్చుకున్న రోజుగా పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి ఆరాచక పాలను తరిమికొట్టిన రోజు గాను, వైయస్సార్ సి పి అధికార మదానికి సమాధి కట్టిన రోజుగా జూన్ నాలుగో తేదీని మాజీ ఎంపీ హరి రామ జోగయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం సాధించారు?

- సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి,నెరవేర్చకుండా ప్రజలను మోసంచేసారు
- రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతూ ప్రజలను అష్టకష్టాలు పెడుతున్నారు
- సంపద సృష్టిస్తామని చెప్పి, రాష్ట్రాన్ని అప్పులమయం చేస్తున్నారు
- ఏ ముఖం పెట్టుకుని సుపరిపాలన వేడుక చేస్తారు
- శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే నల్లబెలూన్లు, కండువాలు లాక్కోవడం, డీజే వాహనం సీజ్ చేయడం దారుణం
- ఎల్లకాలం చంద్రబాబు ప్రభుత్వం ఉండదని పోలీసులు గుర్తుపెట్టుకోవాలి
- వెన్నుపోటు దినం కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్





**రాజమహేంద్రవరం, జూన్ 4, మనం న్యూస్ :** ఎన్నో హామీలు గుప్పించి సూపర్ సిక్స్ హామీల పేరుతో నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు. ఏడాది పాలనలో చేసింది ఏమీ లేదన్నారు. అందుకే చంద్రబాబు మోసాన్ని ప్రజలకు తెలియజేయడానికి నిరసన కార్యక్రమాన్ని వైసిపి తలపెట్టిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం బుధవారం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా చంద్రబాబు చేసిన మోసం, సాగిస్తున్న అరాచకాలకు నిరసనగా జాంపేట ఆజాద్ చౌక్, జండా పంజా రోడ్, సూర్య హెూటల్, సబ్ కలెక్టరేట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు.

బాబు ష్యూరిటీ మోసం, ఉచిత పంటల బీమాకు పంగనామాలు, నిరుద్యోగ భృతి నెలకు రూ 3000వేలు ఎప్పుడిస్తావ్ బాబు .. వంటి నినాదాలతో కూడిన ప్ల కార్డులు చేతబట్టి, నల్లబెలూన్ల, నల్ల కండువాలు ధరించి వైసిపి శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నారు. అయితే పోలీసులు బెలూన్లను , నల్ల కండువాలను లాక్కుని చిందరవందర చేసారు. డీజేను సీజ్ చేసారు. ఈ చర్యలకు వైసిపి శ్రేణులు నిరసన తెలుపుతూ అడ్డుకోవడం, పోలీసులు నిరసనకారులను లాక్కెళ్లడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే, పోలీసులు ఇలా చేయడం ఎక్కడి న్యాయమని భరత్ నిలదీశారు. పార్టీ శ్రేణులను లాక్కెళ్ళడాన్ని ఆయన అడ్డుకున్నారు. ర్యాలీ అనంతరం వైసిపి జిల్లా పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి తదితరులతో కల్సి మాజీ ఎంపీ భరత్ ఆర్డీవోకు వినతిపత్రం అందజేసారు.

ఈసందర్భంగా మాజీ ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ ఒక్క హామీ నిలబెట్టుకోలేదు సరికదా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తున్నారని విమర్శించారు. ప్రజలను అష్టకష్టాలు పెడుతున్నారని, మరోపక్క వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తూ రాక్షసానందం పొందుతున్నారని ఆయన విమర్శించారు. కూటమి పాలన వచ్చాక రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలు సంతోషంగా లేరన్నది వాస్తవమన్నారు. సంపద సృష్టి అని చెప్పారని, ఎక్కడ సృష్టించారని ఆయన నిలదీశారు. సంపద సృష్టించకపోగా లక్షా 60వేల రూపాయలు అప్పు చేసి, రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ధాన్యం రైతులు గానీ, మిర్చి రైతులు గానీ, ప్రత్తి రైతులు గానీ, ఆక్వా రైతులు గానీ, పొగాకురైతులు గానీ, ఏ రైతుని చూసినా పరిస్థితి దయనీయంగానే ఉందన్నారు. ఏ రైతుకి మద్దతు ధర రావడం లేదన్నారు. రైతులకు సబ్సిడీ ఇస్తామని చెప్పి ఇవ్వడం ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు.

నిరుద్యోగ భృతి నెలకు రూ 3000వేలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని భరత్ పేర్కొన్నారు. ఆఖరికి డీఎస్సీ కూడా ఆలస్యంగా ప్రకటించి కనీసం సమయం కూడా ఇవ్వకుండా పరీక్షలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన విమర్శించారు. ప్రభుత్వ హామీలు నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే, కార్యకర్తల నుంచి నల్ల బెలూన్లు, కండువాలు, ఫ్లెక్సీలను పోలీసులు లాక్కోవడం, డీజే వాహనాన్ని సీజ్ చేయడం దారుణమని భరత్ విమర్శించారు. ఎల్లకాలం చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉండదన్న విషయం పోలీసులు గుర్తుపెట్టుకోవాలన్నారు. రేపు రాబోయేది మా ప్రభుత్వమేనని, అది ప్రజా ప్రభుత్వమని తెలుసుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. వాలంటీర్లకు పదివేలు జీతం చేస్తామని ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ చెప్పారని, అయితే ఎన్నికలయ్యాక వాలంటీర్లను పీకేశారని, దీనికి ఏమి సమాధానం చెబుతారని భరత్ ప్రశ్నించారు. రేషన్ నేరుగా ఇంటికి అందించే ఎండియు ఆపరేటర్లను తొలగించి, మళ్ళీ షాపుల దగ్గరకు రమ్మనడం దారుణమన్నారు. ఎండియు ఆపరేటర్లకు ఒప్పందం ఇంకా రెండేళ్ల వరకు ఉన్నప్పటికీ తొలగించడం దారుణమన్నారు. పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు ఇప్పుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, రేపొద్దున పవన్ కళ్యాణ్ కి కూడా వెన్నుపోటు తప్పదని భరత్ వ్యాఖ్యానించారు. ఇది గుర్తించి నడుచుకోవాలన్నారు. ఈ ఆందోళన కార్యక్రమానికి విశాఖ నుంచి వచ్చిన పరిశీలకులు గురుమూర్తి రెడ్డికి, అలాగే ఆందోళనలో పాల్గొన్న వైసిపి శ్రేణులకు భరత్ ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలి

**స్వచ్ఛంద సేవా సంస్థలు బాధ్యతాయుతంగా పనిచెయ్యాలి**

**-హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ పై పనిచేస్తున్నాస్వచ్ఛంద సేవా సంస్థలు ప్రాంతీయ సమీక్ష సమావేశం**





**రాజమహేంద్రవరం, జూన్ 04, మనం న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై సేవలందిస్తున్న 12 స్వచ్ఛంద సేవా సంస్థల సిబ్బందితో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. కె. నీలకంఠ రెడ్డి, ఐ.ఎ.ఎస్. షెల్టన్ హెరిటల్ లో జరిగిన సమావేశంలో ఆయన సమీక్షించారు. స్వచ్ఛంద సేవ సంస్థలు హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ సుఖవ్యాధులు పై ఫిమేల్ సెక్స్ వర్కర్స్ ట్రాన్సజెండర్, ఎం.ఎస్. ఎమ్. మరియు మైగ్రేట్ ప్రజలకు అందుతున్న సేవలు మరియు నివారణ చర్యలపై స్వచ్ఛంద సేవా సంస్థల అందిస్తున్న సేవలను ఆయన సమీక్ష చేయడం జరిగింది. ముఖ్యంగా హై రిస్క్ గ్రూపుల వారికి హెచ్.ఐ.వి. ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించి ఎవరు హెచ్ఐవి మరియు సుఖ వ్యాధుల బారిన పడకుండగా ఈ స్వచ్ఛంద సేవా సంస్థలు బాధ్యతగా ఉండాలని మరియు ఎవరికైనా హెచ్.ఐ.వి. మరియు సుఖ వ్యాధులు సంక్రమించిన ఎడల వారికి పూర్తి చికిత్స అందించాలని చికిత్సలో ఎటువంటి లోపం ఉండకూడదని, హెచ్.ఐ.వి.గా గుర్తించిన రోజునుంటే వారికి మందులు అందించాలని మరియు భాగస్వామి పరీక్షలు కూడా వెనువెంటనే చేయించాలని సుఖ వ్యాధులు ఉన్నయెడల డి.ఎస్.ఆర్.సి. సెంటర్లో పూర్తి చికిత్స అందించాలని ఆయన తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు సంచాలకులు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ డా. వై. కామేశ్వర ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ డా.టి. మంజుల ఎస్.టి.ఐ. డా.ప్రసన్న, జాయింట్ డైరెక్టర్ బ్లడ్ ట్రాన్స్మిషన్ యూనిట్ డా. భాగ్యలక్ష్మి, ప్రొక్యూరిమెంట్ డిపార్ట్మెంట్, డిప్యూటీ డైరెక్టర్, డా. శ్రీనివాస్ వర్మ మరియు జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టిబి ఆఫీసర్స్ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పాల్గొన్నారు.

# చెందుర్తిలో ముగ్గుల పోటీలు రంగవల్లులను తీర్చిదిద్దిన మహిళలు







**గొల్లప్రోలు జూన్ 4 మనం న్యూస్ :** గొల్లప్రోలు మండలం చందుర్తి జనసేన పార్టీ నాయకుడు పినక వెంకట్రావు ఆధ్వర్యంలో బుధవారం ముగ్గులుపోటీలు నిర్వహించా రు ఈ కార్యక్రమానికి పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు అనంతరం చందుర్తి జనసేన పార్టీ నాయకుల తోనూ కార్యకర్తలతో ముచ్చటిస్తూ మర్రెడ్డి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారుతదుపరి నేతలు కార్యకర్తలతో ముగ్గుల పోటీలను తిలకించి 50 మంది పోటీలో పాల్గొన్న మహిళలకు పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మరిరెడ్డి శ్రీనివాసరావు చందుర్తి జనసేన పార్టీ నాయకుడుపెన్కావెంకట్రా వు ముద్దుల మీదగా విజేతలకు హార్ట్ బాక్సులునగదు బహుమతి గా. అందించారు దీనిలో భాగంగా పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చెందుర్తిలోఅనాధబాలిక4 తరగతి చదువుతున్న ఇంటిప ల్లి.ఖజానాకు పవన్ కళ్యాణ్ సొంత నిధులు 4000 పెన్షన్ అందజేశారు ఈ బాలికకు తల్లిదండ్రులు లేని కారణంగా ఆమె సంరక్షణకు జనసేన పార్టీ తరఫున ప్రతినెల నాలుగు వేల రూపాయలు ఆర్థిక సహకారం అందివ్వడం జరుగుతుందని జనసేన పార్టీ పిఠాపురం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ఇంటిపల్లి ఖజానా కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు బస్వా చిట్టిబాబు బలిరెడ్డి గంగ పర్ల రాజా మామిడాల సూరిబాబు స్థానిక నేతలు వెనక దుర్గాప్రసాద్ చిన్న లచ్చ బాబు గానాల వాసు యనమల గోవిందు సూనెడ్డి శ్రీను యనమల శ్రీను కురందాసు నూకరాజు గిడుతూరి రాంబాబు నక్క తలుపులు పోతిన త్రిమూర్తులు కూటమినేతలు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేత వెంకటమరి రెడ్డి వెంట పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం వీర మహిళలు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు పెద్ద ఎత్తున నిర్వహించారు.

# వైసీపీ నేతల బారి నుండి రాష్ట్రాన్ని కాపాడాలి

**వానపల్లి పల్లాలమ్మ అమ్మవారి ఆలయంలో టిడిపి నేతలు పూజలు.**

**విష ప్రచారంతో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రగతిని దెబ్బతీస్తున్నారు.**





**కొత్తపేట జూన్ 4 మనం న్యూస్ :** కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ ఆధ్వర్యంలో వైసీపీ నేతల బారి నుండి రాష్ట్రాన్ని కాపాడాలని కోరుతూ వానపల్లి పల్లాలమ్మ అమ్మ వారి ఆలయంలో టిడిపి నేతలు, పార్టీ నాయకులు వానపల్లి పళ్ళమాంబికా అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి మాట్లాడుతూ వెన్నుపోటు, పన్నుపోటు, రక్తపోటు అంటూ వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచారాలు వారి మానసిక పరిస్థితికి అద్దం పడుతుందని, ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టి, ప్రగతి పథంలో ముందుకు వెళుతున్న వైనాన్ని చూసి ఓర్వలేక వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి అసాంఘిక శక్తులకు మద్దతిస్తూ మరోసారి తన విధ్వంసకర మనస్తత్వాన్ని బయట పెట్టుకుంటున్నారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాదైన సందర్భంగా వైసీపీ నేతలు వెన్నుపోటు దినమంటూ రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్ స్తంభింప చేయడం, వాహనదారులను ఇబ్బందులకు గురి చేయడం దిన చర్యగా పెట్టుకున్నారు. వైసిపి నేతలు కుయుక్తులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ పల్లి భీమారావు అవిడి డిస్ట్రిబ్యూటీ కమిటీ చైర్మన్ చవల జగన్నాధం, కొత్తపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి ఏసు, వానపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వీరన్న, పార్టీ నేతలు మద్దింశెట్టి ఆదియ్య , పోలాబత్తుల సుబ్రహ్మణ్యం, సిద్ధాబత్తుల బహుదూర్, కంచుస్థంభం లక్ష్మణరావు, కంచుస్థంభం రామకృష్ణ, వనుము పల్లంశెట్టి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ఎస్పీ బాలు 79వ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, జూన్ 04, మనం న్యూస్ :** రాకా, గోదావరి కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ధవళేశ్వరం పద్మశ్రీ ఘంటసాల విగ్రహం సమీపంలో శ్రీపతి పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం 79 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, అధ్యక్షులు జీ. వీ.రమణ మాట్లాడుతూ బాలు తో సాంగత్యం మరువురానిది, నెల్లూరు లో పుట్టినా ప్రపంచ దేశాల్లో కీర్తి గడించి తెలుగు వారి ఔనన్నత్యానికి ప్రతీక గా నిలిచారన్నారు, కార్యాధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు మాట్లాడుతూ బాలు ని భారతరత్న తో బాలు ని కేంద్రం సత్కరించాలని సూచించారు, ఉపాధ్యక్షులు గ్రంధి జగన్నాథం మాట్లాడుతూ పదాహరు భాషల్లో ఏభై వేల పాటలు పాడిన ఏకైక గాయకుడు బాలు అని కొనియాడారు, కోశాధికారి సురపురెడ్డి తాతారావు మాట్లాడుతూ బాలు ఇంట్లో గంటలు గంటలు గడిపిన మధుర క్షణాలను వివరించారు, మున్సిపల్ డి ఈ ఈ మధర్సా ఆలి, రాయుడు చంద్ర శేఖర్, బర్రె సుబ్రహ్మణ్యం, పుసులూరి శేషు కుమార్, ముదెడ్ల రమేష్ బాలు సినీ రంగానికి, సమాజానికి చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో గాదిరాజు రామరాజు మడిచేర్ల మహాలక్ష్మి, దాసరి సాయిబాబు, అశోక్ బాబు, యార్లగడ్డ చిట్టి బాబు, వగ్రే రమేష్, యర్రా లక్ష్మణరావు, ఎన్. సతీష్. వై. కె. స్వామి, ఎన్.పండు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి మోసం చేసిన కూటమి ప్రభుత్వం








**గొల్లప్రోలు జూన్ 4. మనం న్యూస్ :** 2024 ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక ఇచ్చినహామీలను అమ లు.చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేశారని కాకినాడ మాజీ ఎంపీ పిఠాపురం మాజీ శాసన సభ్యురా లు. పిఠాపురం వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథంరాష్ట్రమాజీ ముఖ్యమంత్రి. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పిఠాపురం ఉప్పాడ సెంటర్లో బుధవారం చంద్రబాబు వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అన్న నిర్వహించారుఅక్కడనుండి శాంతియుతంగార్యాలీగా కాలిన డకన బయలుదేరి గోరస సెంటర్లో అంబేద్కర్ కాంచ విగ్రహానిక వద్ద నిరసన వ్యక్తం చేశారు అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి ర్యాలీ గా.బయలుదేరిన వైసీపీ శ్రేణులకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ గీతమ్మకు మద్దతుగా నిలిచారు తాసిల్దార్ కార్యాలయం వద్దకు వేలాదిమంది కార్యకర్తలు మహిళలు చేరుకుని వంగా గీత నాయకత్వం వర్ధిల్లాలి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ తాసిల్దార్ కార్యాలయం పరిసర ప్రాంతాలు నినాదాలతో మారుమ్రోగాయి నియోజకవర్గం నుండి వేలాదిమంది వైసీపీ శ్రేణులు ఈమధ్య పిఠాపురం వైసీపీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథం పిఠాపురం తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసి ర్యాలీగా పిఠాపురం టౌన్ మెయిన్ రోడ్డు నుండి బయలుదేరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నేతలు పిఠాపురం వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రావుల మాధవరావు వైయస్సార్ పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి మొగలి అయ్యారావు జ్యోతుల బీముడు వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడుఅంజూరి రాంబాబు తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు మాజీ ఎంపీ వంగా గీతం వెంట పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ అడ్డాలో రైతుల ఇక్కట్లు





**గొల్లప్రోలు జూన్ 4 మనం న్యూస్ :** ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఇంటికి చేరాలం టే రైతులు వెయ్యప్రాయాసులకు గురవుతున్నారు ఇదిగో చూడండి ఈ వేసవిపంటచేతికందే సమ య%శీ%లో పడిన అకాల వర్షాల కారణంగా గొల్లప్రోలు సీతానగరం లక్ష్మీపురం హాయ్ కొట్టు రైతులకు తీరని నష్టం కష్టం ఎదురవుతుంది వేసవి పంటలో ధాన్యం ధర 75 కేజీల ధాన్యం బస్తా 1400 ధర పలికితే ధాన్యం ఇంటికి చేరటానికి బస్తా కి అంటే 75 కేజీల ధాన్యం బస్తాకి 150 నుంచి 200 రూపాయ లు ఖర్చు అవుతుంది అలాగే 10 బస్తాలు ధాన్యం ఎడ్లబలుపై ఇంటికి చేరాలంటే. అన్నదాతలకు 2000 రూపాయలు అదనం ఖర్చులు భారం మోయాల్సి వస్తుందన్నారు ఈ పుంత గొల్లప్రోలు నుండి సీతానగరం లక్ష్మీపురం హాయ్ కొట్టు భూముల రైతులు పండించిన ధాన్యం ఈ పుంత మార్గంలోనే ఇంటికి చేరాలి ఈ మార్గంలో వర్షం పడితే ట్రాక్టర్లు లారీలు వెళ్లే పరిస్థితులు కనిపించ వు. ఈ మార్గంలో చూడండి ఎడ్ల పళ్ళుమోకాలుఎత్తు బురదలోంచి బయటపడుతున్నాయిఇది గొల్లప్రోలు మండలం సీతానగరం రైతుల దుస్థితి దీనిపై పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ రైతు శ్రేయస్సు కోరి ఈ పుంత మార్గాన్ని అభివృద్ధిపరిచే దిశగా చర్యలు చేపట్టాలని5 వేల భూముల హాయ్ కొట్టు రైతులు కోరుతున్నారు కూటమి ప్రభుత్వం పంట కాలువలు రోడ్నిర్మానాలు అనేక అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజా రంజక పాలన సాగిస్తున్నారు కాస్త మా పుంత మార్గం అభివృద్ధి చేయండి మహాప్ర బో అని అన్నదాతలు ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ని వేడుకుంటున్నారు.

# కాలువ పూడికతీత పనులు పరిశీలించిన అధికారులు







**గొల్లప్రోలు, జూన్ 4,మనం న్యూస్ :** పనులు సక్రమంగా చేపట్టడం లేదని రైతుల ఫిర్యాదు మేరకు మంగళవారం ఇరిగేషన్ అధికారులు కాలువ పూడికతీత పనులను పరిశీలించారు. గొల్లప్రోలు గ్రామ శివారు పంట పొలాల్లో జరుగుతున్న వీర్రాజు పంట కాలువ పనులను ఇరిగేషన్ డిఈ సంతోష్ కుమార్, జేఈ పద్మజ, ఫీల్డ్ అసిస్టెంట్ సాయి తదితరులు పరిశీలించారు. ఈసందర్భంగా పలువురు రైతులు కాలువ పూడిక తీత పనులు రెండు కిలోమీటర్ల మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలుపుతున్నారని దీనివల్ల శివారు ప్రాంతాల పొలాలకు సక్రమంగా నీరు అందే అవకాశం లేదన్నారు.దీనిపై స్పందించిన డిఈ కాలువకు 4 కిలోమీటర్ల మేర పూడిక పనులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులు శ్రేయస్సు దృశ్య వీర్రాజు కాలువకు పుంత దొడ్డి నుండి బుల్లి తల్లి పొలాల మీదుగా పెద్ద ఏటి వరకు నాలుగు కిలోమీటర్ల మేర తవకం పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.కాలువ పనులు పారదర్శంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువు రైతులు అధికారులను ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు దువ్వా వెంకట కొండలరావు, జనసేన నాయకులు,నీటి సంఘం డైరెక్టర్ అక్కిరెడ్డి శ్రీను, రైతులు కోరకుప్ప చక్రం, పెద్దిశెట్టి అర్జున మర్రి తిరుపతయ్య, మర్రి శ్రీను చేబ్రోలు గ్రామానికి చెందిన పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు

## చిన్న దోమకాటుతో పెద్దవ్యాధులతో ముప్పు

### డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్



**పాలకొల్లు, జూన్ 4, మనం ప్రతి నిధి :** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవాలు లో భాగంగా పి హెచ్ సి నందు సిబ్బందికి మలేరియా వ్యాప్తి పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ చిన్న దోమకాటుతో పెద్ద వ్యాధులు ముప్పు వాటిల్లుతుందని. ప్రతి ఒక్కరూ దోమ కాటుకి గురికాకుండా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని దోమల పెరుగుదలను అరికట్టుకుంటే వ్యాధులు బారిన పడకుండా రక్షింపబడతారని తెలియజేశారు. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు మాట్లాడుతూ నీటి నిల్వలు ఎక్కువగా ఉన్నచోట దోమ నీటిలో గుడ్లు పెడుతుందని అవి లార్వాలుగా తయారై. దోమలుగా వృద్ధి చెంది మనుషులపై దాడి చేసి మలేరియా. డెంగ్యూ. చికెన్ గున్యా. బోధవ్యాధి. మెదడువాపు వ్యాధులు కు గురవుతారని ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండుటకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎవరికైనా చలి జ్వరం. ఒంటి నొప్పులు. తలనొప్పి వికారం ఉంటే మలేరియా జ్వరముగా అనుమానించి వెంటనే వైద్య సిబ్బందినీ సంప్రదించి చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. నవ్య జీవన్. ఇంచార్జ్ సబ్ యూనిట్ అధికారి జి. బాలచంద్రుడు. పి హెచ్ ఎన్ పి. ఎలిజిబెత్. సూపర్వైజర్ జి ఉదయ్ చందర్. ఎస్ కె అమలేశ్వరరావు. ఎస్ టి ఎస్. కే సత్తిబాబు. ఎల్ టి లు. కే ప్రసాద్. సిహెచ్ సత్యప్రసాద్. హెల్త్ అసిస్టెంట్లు. ఏ ఎన్ ఎం లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరికి నిరసనగా వెన్నుపోటు దినం



**మైలవరం జూన్ 4 మనం న్యూస్:** వెన్నుపోటు దినము కార్యక్రమంలో భాగంగా స్థానిక నియోజకవర్గంలో మాజీ మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి శ్రేణుల నిరసన ర్యాలీ నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా వెన్నుపోటు దినం జరిగింది. నమ్మించి నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం అంటూ, ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని సమర్పించిన జోగి రమేష్ వైసీపీ శ్రేణులు. సూపర్ సిక్స్ తో సహా 143 పథకాలను తుంగలో తొక్కిన చంద్రబాబు నాయుడు, జోగి రమేష్ ఏదైనా ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేశారా అంటూ ప్రశ్నించిన జోగి రమేష్, ఎల్ హెచ్ రెడ్డి కాంప్లెక్స్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.

## మున్సిపాలిటీల్లో ఆస్థి పన్ను పెంచాలని నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి




**పాలకొల్లు, జూన్ 4,దమనం ప్రతి నిధి** మున్సిపాలిటీల్లో ఆస్థి పన్ను పెంచాలని నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి జెవిన్వి గోపాలన్ కోరారు. ఆస్తి పన్నులను పెంచినందుకు వ్యతిరేకంగా పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది అయిందని తాము సంపద పెంచి ప్రజలకు పంచుతామని అధికారంలోకి రాకముందు చెప్పారని, అయితే ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మున్సిపాలిటీల్లో పన్ను పెంచిందని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ అదనపు ధరలను వసూలు చేస్తోందని చెప్పారు. ఆస్తి పెంపకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రూ784 కోట్లు వసూలు చేయాలని టార్గెట్ పెట్టిందని చెప్పారు.తాము తీవ్రంగా ప్రతిఘటించగా కేవలం కొత్తవి కొలుస్తున్నామని చెబుతున్నారని చెప్పారు.అయితే ఆస్తి పన్ను పెంచాలని నిర్ణయం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఇంకా ర్యాలీ లో సిపిఎం మండల కార్యదర్శి లు జవ్వాది శ్రీనివాస్,తానేటి బాలరాజు,బాతిరెడ్డి జార్జి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరకాలంలో ప్రగతి లేదు



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 4 మనం న్యూస్ :** చింతలపూడిలో జరుగుతున్న వెన్నుపోటుదినం కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం నుంచి వైసీపీ నేతలు బుధవారం తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో పట్టణవైసీపీ నేతలు వెంకన్న కిషోర్ వినోదు వీళ్ళతో కలిసి మున్సిపల్ చైర్మన్ బత్తిన నాగలక్ష్మి పాల్గొన్నారుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో సాధించిన ప్రగతి ఏమీ లేదని అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు

## పాలకొల్లులో వైఎస్ఆర్సిపి వెన్నుపోటు దినం



**పాలకొల్లు, జూన్ 4, మనం ప్రతినిధి:** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం బుధవారం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని, అందుకే వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గున్నం నాగబాబు,ఎడ్ల తాతాజీ, దత్తాత్రేయ వర్మ, ఆనంద ప్రకాష్, గోవిందరాజులు నాయుడు, కర్ర జై చరిత, పెదపాటి పెద్దిరాజు, మద్దా చంద్రకళ, కోరడ శ్రీనివాస్, వినుకొండ రవి, జోగాడ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు, గొడ్డలి వేటు పేటెంట్ జగన్

### – మాజీ ఎమ్మెల్సీ అంగర



**పాలకొల్లు, జూన్ 4, మనం ప్రతినిధి :** వెన్నుపోటు, గొడ్డలి వేటు పేటెంట్ జగనేనని మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. పాలకొల్లులో బుధవారం మంత్రి కార్యాలయంలో కూటమి నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ఆధ్వర్యంలో ఈరోజు వెన్నుపోటు దినం గా ఊరేగింపులు జరపడం జగన్ కి, ఆ పార్టీ నాయకులకు సిగ్గు లేకపోవడమేనని అంగర పేర్కొన్నారు. ప్రజలకు వెన్నుపోట్లు, బాబాయ్ కి గొడ్డలి వేటు వేసింది జగన్ కాదా అని ప్రశ్నించారు. అక్రమ సంపాదనతో లక్షల కోట్లు కూడబెట్టడమే కాకుండా ఆస్తి కోసం సొంత తల్లిని చెల్లిని కూడా మోసగించి ఏడిపించిన ఘనుడు జగనని తెలిపారు. జగన్కు మతిభ్రమించిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో బీసీలను మోసం దగా చేసిన బీసీల ద్రోహి జగన్ అని అంగర తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు మాట్లాడుతూ వైసీపీ రాక్షస ప్రభుత్వ పాలన విముక్తి పొంది సంవత్సరం గడిచినందున వైసీపీ శ్రేణులు సైతం ఆనందంతో ఊరేగింపులు జరపడం సమంజస్మేనన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్లలో జరిగిన కుంభకోణాల నుంచి ప్రజలను దారి మళ్ళించడానికి ధర్నాల డ్రామాకు జగన్ ముఠా తెర లేపింది అన్నారు. గత ప్రభుత్వ తొలి ఏడాదిలో 10 శాతం హామీలను అమలు చేస్తే కూటమి ప్రభుత్వం 70 శాతం హామీలను నెరవేర్చిన విషయాన్ని ప్రజలందరికీ తెలుసు అన్నారు. 85 శాతం హామీలను ఎగ్గొట్టిన వైసిపికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని బాబు స్పష్టం చేశారు. టిడిపి జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు కర్నెన గౌరు నాయుడు మాట్లాడుతూ జగన్ ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడు అన్నారు. ఆస్తికోసం తల్లి చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడు అన్నారు. జనసేన జిల్లా నాయకుడు తులా రామలింగేశ్వరరావు మాట్లాడుతూ మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికి జగన్ వెన్నుపోటు పొడిచాడు అని ఆరోపించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు కొల్లి కొండ ప్రసాద్ మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వదలడంతో పాటు అన్ని వర్గాల ప్రజలను దగా మోసం చేశాడని ఆరోపించారు. సమావేశంలో నాయకులు పాలకొల్లు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి వల్లభు శ్రీనివాస్, ధనాని సూర్య ప్రకాష్ తమ్మినేడి సత్యనారాయణ, మీసాల రామచంద్రరావు, పొట్నూరి శ్రీనివాస్,మల్లంపల్లి పకీర్ బాబు, గాదె చిన్న వెంకన్న, కిలారి రామారావు, మండిల రాంప్రసాద్ జనసేన నాయకులు, సిడిగం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరులో వెన్నుపోటు దినం విజయవంతం

### మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్

### భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

### కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్

### ప్రస్తుతం చంద్రబాబుపై 80% వ్యతిరేకత ఉంది రాబోయేది జగన్ ప్రభుత్వమే : డిఎన్ఆర్




**కైకలూరు, జూన్ 4, మనం బ్యూరో :** కైకలూరులో వెన్నుపోటు దినం విజయవంతంగా నిర్వహించామని మాజీ ఎమ్మెల్యే, ఏలూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దూలం నాగేశ్వరావు అన్నారు వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వెన్నుపోటు దినం విజయవంతం చేశామని డిఎన్ఆర్ అన్నారు కైకలూరు నియోజకవర్గ నలుమూలల నుండి అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేశారని సంవత్సర కాలంలో 80 శాతం సంక్షేమ పథకాలు అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు పచ్చి అబద్దాలకోరని డిఎన్ఆర్ అన్నారు జగన్ ప్రతి ఒక్క బిడ్డ ఇంగ్లీష్ మీడియం లో చదవాలని ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియం తీసుకొస్తే చంద్రబాబు తెలుగు మీడియం కె పరిమితం చేశారని, 50 ఏళ్లు దాటిన బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు పెన్షన్ ఇస్తానని, అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు అకౌంట్ లో వేస్తానన్న చంద్రబాబు రైతులకు వెన్నుపోటు పడటం కాదా, ఆడబిడ్డ నిధి కింద ఆంధ్రప్రదేశ్ లో ఉన్న 18 ఏళ్ల దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అకౌంట్ లో వేస్తానని ఆడబిడ్డలను మోసం చేయడం కాదా, తల్లికి వందనం పథకం పేరుతో చదువుకునే ప్రతి బిడ్డకి 15000 రూపాయలు వేస్తానని మొఖం చాటేస్తున్న చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి క్షమాపణలు చెప్పాలన్నారు. కైకలూరు ప్రాంతంలో 80 శాతం ప్రజలు ఆక్వా సాగు చేస్తున్నారు జగన్ ప్రభుత్వంలో రూ 1. 50 పైసలకి కరెంటు అందించే వారమని చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ 2.50 పైసలు నుండి రూ 3.50 వరకు వసూలు చేస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. ఏలూరు జిల్లాలో ని ప్రతి నియోజకవర్గంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని డిఎన్ఆర్ తెలిపారు. ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కారుమూరు సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు అమరావతి పేరుతో ప్రజలను మోసం చేస్తూ, ప్రజలకు న్యాయం చేద్దామని కానీ సంక్షేమ పథకాలు అమలు చేద్దామని గాని ప్రజలకు మంచి చేద్దామని గాని రాష్ట్రాన్ని బాగు చేద్దాం అని కానీ ఏ కోశానా ఆలోచించడం లేదన్నారు సంక్షేమ పథకాలను చంద్రబాబు వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారని సునీల్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ వెన్నుపోటు దినాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని పేద బలహీన వర్గాలు కూటమి చేసిన మోసపూరిత హామీలకు మోసపోయి వెన్నుపోటు గురైన జూన్ 4 న వెన్నుపోటు దినం గా నిర్వహించడం కూటమి నాయకులకు బుద్ధి చెప్పటమేనని ఎంపీపీ రామిశెట్టి అన్నారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీతి నిజాయితీగా ఇచ్చిన ప్రతి హామీని 100% అమలు చేసి ప్రజల దృష్టిలో దేవుడయ్యారన్నారు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా వైఎస్ఆర్సిపి ముందుకు వెళుతుందని చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామన్నారు అనంతరం కైకలూరు తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమానికి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.







# ఏడాది పాలన ఎండమావి

- కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- జాతీయ ప్రధాన రహదారి మీదుగా వైఎస్ఆర్సిపి శ్రేణులతో భారీ ర్యాలీ
- వెన్నుపోటు దినం కార్యక్రమంలో ధర్నా చేస్తున్న బాలరాజు పార్టీ శ్రేణులు
- తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పిస్తున్న బాలరాజు పార్టీ శ్రేణులు








కొయ్యలగూడెం జూన్ 4 మనం ప్రతినిధి : కొయ్యలగూడెం లో నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో శ్రేణులను ఉత్సాహపరిచిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కొయ్యలగూడెం:గణేష్ సెంటర్లో చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి కదం తొక్కిన వైఎస్ఆర్సిపి శ్రేణులు. ఏడాది పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వ పాలన ప్రజల ఆశలకు ఎండమావి గా మారిందనీ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొయ్యలగూడెంలో బుధవారం చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని తన ఆధ్వర్యంలో బాలరాజు నిర్వహించారు.గత సార్వత్రిక ఎన్నికలలో అతుకుల బొంతలతో కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి పాలనలోకి అయితే వచ్చిందనీ కానీ వారికి ఇచ్చిన నూట నలభై మూడు హామీలను తుంగలోకి తొక్కింది అన్నారు.సూపర్ సిక్స్ పథకాలను పక్కనపెట్టి కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుంది అన్నారు. దగాకి,మోసానికి, వంచనకు, వెన్నుపోటుకు ఒక రూపం దాల్చితే అది నారా చంద్రబాబు నాయుడు అంటూ ఎద్దేవా చేశారు.ఆర్భాటపు తండ్రికి ఉత్త పుత్రుడు,దత్తపుత్రుడుగా నారా లోకేష్, పవన్ కళ్యాణ్ లు మారారని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలోకి వచ్చిన ఏడాదిలోపే ప్రజలలో పూర్తిగా విశ్వాసాన్ని కోల్పోయిందని,ప్రజల దృష్టిని మరల్చేందుకు జగన్ మోహన్ రెడ్డి, ఆయన అమలు చేసిన పథకాలపై దుష్ప్రచారాలను చేస్తోంది అన్నారు. ప్రజలలో జగన్ మోహన్ రెడ్డిని దూరం చేసుకున్నామనే భావన అన్ని వర్గాలలోను ఉంది అని అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో ఓటమి అనంతరం రెండున్నర సంవత్సరాలకు పైగా హైదరాబాద్ కి పరిమితమైన చంద్రబాబు నాయుడు తిరిగి రాష్ట్రంలోకి రావడానికి దత్తపుత్రుడు వచ్చే వరకు దిక్కు లేకుండా పోయింది అన్నారు.కానీ గత ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి ప్రజా తీర్పును శిరసావహించి ఓటమికి బాధ్యత వహించారన్నారు.అన్నం పెడుతున్న తన మాటలకంటే చంద్రబాబు నాయుడు పెడతానన్న పలావు గురించి ఆలోచించి ప్రజలు మోసపోయారని గ్రహించరు ఆయన ప్రజల తరపున పోరాడేందుకు ఎన్నికల ఫలితాల అనంతరం రోజుల వ్యవధిలోనే ప్రజా సమస్యల పరిష్కారానికి రోడ్ ఎక్కారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఖజానా ఖాళీ అంటూ అనడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. రెండున్నర సంవత్సరాల కరోనా విలయంలో దేశంలోని ఇతర రాష్ట్రాల పేదప్రజలు పూట గడవడానికి కష్టాలు పడగా వైయస్సార్సీపి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖంగా బ్రతకగలిగారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తన రాజకీయ జీవితంలో ఏఒక్క సారి కూడా సొంత బలంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని అసమర్థుడు అన్నారు.ఏదో ఒక పార్టీ ప్రాపకం పొందటం తదుపరి వారితో విభేదించడం మళ్ళీ అవసరానికి జత కట్టడం ఆయన నయవంచనకు నిదర్శనం అన్నారు.ప్రజలలో పెల్లిబిక్కుతోన్న అసంతృప్తి చూసి స్థానిక ఎన్నికలకు సైతం వెళ్లలేని దుస్థితి కూటమి ప్రభుత్వానికి ఏర్పడింది అన్నారు.జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం సై అంటుంటే దత్తపుత్రుని అడ్డం పెట్టుకుని గండం గడవడం కోసం చంద్రబాబు నాయుడు ఎదురు చూస్తున్నాడన్నారు.రాష్ట్రంలో ఎన్నికలు ఏ సమయంలో వచ్చినా రిటర్న్ గిఫ్ట్ తీసుకోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి అని సూచించారు. వైఎస్ఆర్సిపి పోలవరం నియోజకవర్గం మండలాల కన్వీనర్లు తుమ్మల పల్లి గంగరాజు,రావు వినోద్,తాండ్ర రాజేష్, బుగ్గా మురళి,అల్లూరి రత్నాజీ,చందా ప్రసాద్, జిల్లా నాయకులు మంతెన సోమరాజు,గొడ్డటి నాగేశ్వరరావు,దాసరి విష్ణు,కామినేని వెంకటేశ్వరరావు, తాళ్లూరి ప్రసాద్,ఆరేటి సత్యనారాయణ, వాసిరెడ్డి మధు,షేక్ సయ్యద్ బాజీ, చిక్కాల దుర్గాప్రసాద్, ప్రేమ్ కుమార్,ఎంపీపీలు సుంకర వెంకటరెడ్డి, గంజిమాల రామారావు,జెడ్పీటీసీలు మోడియం రామ తులసి,కులుమ హేమ కుమారి,మల్లం వసంత రావు,పొగాకు బోర్డు రైతు సంఘం అధ్యక్షులు గంటాశాల గాంధీ,నూకల రాము, సంకుకొండ,మునిశెట్టి వేదకుమారి, ఘంటసాల సీనమ్మ,చిడిపి రవి,ఏలేటి చంద్రం,దూలపల్లి కాంతారావు, కంచర్ల సత్యనారాయణ, మందపాటి రామకృష్ణ, పసుపులేటి రాంబాబు,జుంగ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మానవజాతి సామాజిక బాధ్యత

### ఎనికేపాడులోని విజయ మహిళా ఫార్మసీ కళాశాలలో ఎస్.ఆర్.కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పర్యావరణ దినోత్సవం

**విజయవాడ జూన్ 4 మనం ప్రతినిధి :** స్థానిక ఎనికెపాడు లోని ఎస్.ఆర్.కె ఫౌండేషన్ వారి విజయ మహిళా ఫార్మసీ కళాశాలలో పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని కళాశాల జాతీయ సేవా విభాగము మరియు ఏ జి ఎస్ – ఐ టి సి – డబ్ల్యు ఓ డబ్ల్యు ఆర్గనైజేషన్ సంయుక్తంగా పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. పద్మలత ముఖ్యఅతిథిగా, ప్రతినిధులు జి రమేష్, జి కిరణ్ బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏ జి ఎస్ – ఐటిసి – డబ్ల్యు ఓ డబ్ల్యు ప్రతినిధులు విద్యార్థులకు శుభ్రత వల్ల కలిగే ఉపయోగాలను వివరించి మొక్కలను పంచిపెట్టి వాటిని నాటే కార్యక్రమం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె పద్మలత మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పర్యావరణం వివిధ కారణాల వల్ల కాలుష్యానికి గురి అవుతుందన్నారు. తద్వారా మానవాళికి వివిధ రకాల వ్యాధులతో పాటు చాలా ఇబ్బందులు సంక్రమిస్తున్నాయన్నారు. మానవజాతి పర్యావరణం గురించి పట్టించుకోకపోతే భూమి పైన మానవజాతి అంతమైనా ఆశ్చర్యపడాల్సిన అవసరము లేదని అభిప్రాయపడ్డారు. మానవజాతి దీనిని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఏ జి ఎస్ – ఐ టి సి – డబ్ల్యూ ఓ డబ్ల్యు ప్రతినిధులు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వనరుల దుర్వినియోగం వలన అంతరించే స్థాయికి వెళ్లామన్నారు. ప్రధానంగా సహజ వనరులు అయిన గాలి, నీరు, ఆకాశం కాలుష్యం అయ్యి మనిషి మనుగడ ప్రమాదంలో పడిందని వివరించారు. భావితరాలకు మనం మంచి ప్రకృతిని ఇవ్వడానికి, దాన్ని కాపాడడానికి, సమాజాన్ని చైతన్యం చేయడానికి ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఒక ఎండిపోయిన మొక్క చిత్రపటాన్ని ఇచ్చి వాటిని పచ్చటి ఆకులతో నింపటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. సమాజంలోని అన్ని తరగతుల వారికి భూ కాలుష్యాన్ని నివారించడానికి ఇంటివద్ద వ్యర్థాలను, తడి, పొడి చెత్తను వేరు చేయడం ,బడి పిల్లలకు భూతాపాన్ని నివారించడానికి చేయవలసిన చర్యల గురించి వివరించటం, వాటిని ఆచరించే విధానాల గురించి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఏ జి ఎస్ – ఐ టి సి – డబ్ల్యూ ఓ డబ్ల్యు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా విభాగం అధికారి ఏ జయరాం రెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# పోలవరంలో జరిగిన భారీ దొంగతనాన్ని చేదించిన పోలవరం పోలీసులు..

- ముప్పై ఒకటి లక్షల, ఎనభై మూడు వేల ఐదువందల, ఎనభై ఎనిమిది రూపాయల విలువ గల బంగారం, వెండి, నగదు స్వాదీనం..
- పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో హిస్టరీ షీటర్ గా నిందితుడు..
- భారీ దొంగతనాన్ని అతి తక్కువ సమయంలో చేదించిన పోలవరం పోలీసు బృంధానికి జిల్లా ఎస్పీ అభినందనలు..





పోలవరం, జూన్ 4 మనం న్యూస్ : పోలవరం మండలం స్థానిక జగన్నాధపేటలో మే 13న జరిగిన బంగారం,వెండి,నగదు దొంగతనం కేసులో ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయిని అదుపులో తీసుకొని 31 లక్షల 83 వేల 588 రూపాయల విలువైన చోరీ సొత్తును రికవరీ చేసిన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ ఆఫీసులో ఎస్పీ మాట్లాడుతూ పోలవరం మండలంలోని స్థానిక జగన్నాథ పేటలో నివాసముంటున్న పద్మనాభుని శ్రీనివాసగుప్తా గత నెల మే13న తన కుటుంబ సభ్యులతో వైద్య నిమిత్తం రాజమహేంద్రవరం వెళ్లగా, అదే రోజు రాత్రి పోలవరం మండలం పాత పట్టిసీమకు చెందిన ఉసురుమర్తి గంగాజలం అనే వ్యక్తి రాత్రి సమయంలో ఇంటి తలుపులు పగలగొట్టి 29 లక్షల 43 వేల 588 రూపాయల విలువ గల బంగారం,వెండి, నగదు దొంగిలించినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనపై పోలవరం పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 42 / 2025 సెక్షన్లు 331 (3) 305(%ూ)దీచీూ% క్రింద కేసు నమోదు చేసి, పోలవరం డిఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు, సిఐ పి.బాల సురేష్, ఎస్ఐ ఎస్.ఎస్.ఎస్.పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి ధర్యాప్తును వేగవంతం చేయగా,ఈ నెల జూన్3 న ఉసురుమర్తి గంగాజలం అనే నిందితుడిని తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ సమీపంలో అదుపులో తీసుకొని విచారణ చేయగా నిందితుడు నేరాన్ని అగీకరించి, దొంగిలించిన వస్తువులు దాచిపెట్టిన ప్రదేశాన్ని చూపించిగా, నిందితుడి పాత ఇంట్లో ట్రంకు పెట్టెలో దాచి ఉంచిన చోరీ సొత్తును స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాదీనం చేసుకున్న వస్తువులలో బంగారం 247.16 గ్రాములు,విలువ ఇరవై రెండు లక్షల పన్నెండు వేల ఎనభై రెండు. వెండి వస్తువులు 2.4కేజీలు, విలువ రెండు లక్షల డెబ్బై ఒక్క వేల ఐదు వందల ఆరు. నగదు ఏడు లక్షలు, నగదు దొంగిలించబడిన ఎనిమిది లక్షల అరవై వేల రూపాయలలో కొంత మొత్తం స్వాధీనం చేసుకున్నట్లు, దొంగతనం జరిగిన మొత్తంలో 95.2% రికవరీ చేసినట్లు తెలిపారు. నిందితుడు పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో హిస్టరీ షీటర్ గా ఉన్నాడని అన్నారు.కేసు దర్యాప్తులో పాల్గొన్న ఎం. వెంకటేశ్వర రావు డిఎస్పి, బాల సురేష్ సిఐ,పవన్ కుమార్ ఎస్ఐ, కె. శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్, జి వి వి ఎస్ సత్యనారాయణ పోలీస్ కానిస్టేబుల్, జె. బాబీ పోలీస్ కానిస్టేబుల్, కె. కోటేశ్వరరావుపోలీస్ కానిస్టేబుల్, మురళీ కృష్ణ పోలీస్ కానిస్టేబుల్ లను జిల్లా ఎస్ ప్రత్యకంగా అభినందించారు.

# సంవత్సర పాలనలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన

### మాజీ ఎంపీ ఎన్టీఆర్ జిల్లా పార్టీ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి

### సూపర్ సిక్స్ పథకాలకు మంగళం పాడిన చంద్రబాబు

### జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

### జగ్గయ్యపేటలో వెన్నుపోటు దినోత్సవం ర్యాలీలో నేతల విమర్శలు







**జగ్గయ్యపేట జూన్ 4 మనం న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలంటు అధికారంలోకి వచ్చి ప్రజలను వెన్నుపోటు పొడిచారని సంవత్సర కాలంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అరాచక పాలన సాగుతోందని మాజీ ఎంపీ ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల రెడ్డి అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల రెడ్డి పాల్గొని కూటమి ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూ టమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన ఇంతవరకు ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి వెన్నుపోటు పొడిచిన సందర్భంగా బుధవారంవెన్నుపోటు దినంగా మాజీ ఎంపీపీ %ఱ% ఎన్టీఆర్ జిల్లా పార్టీ పరిశీలికలు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి , నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నుంచి స్థానిక బస్టాండ్ సెంటర్ మీదగా నెహ్రూ చౌక్ నుంచి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు వైయస్సార్సీపి శ్రేణులు తో కలిసి పాదయాత్రగా వెళ్లి విజ్ఞాపన పత్రం స్థానిక ఎమ్మార్వో గారికి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. సూపర్-6 హామీల అమలుపై ప్రశ్నిస్తూ చంద్రబాబు చేస్తున్న మోసాల్ని నిలదీస్తూ రెడ్ బుక్ పేరుతో చేస్తున్న అన్యాయాలు, అరాచకాలపై గళమెత్తుతూ ఈ వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి చెప్పిన సూపర్ సిక్స్ లో నిరుద్యోగ యువతకు నెలకు 3000 నిరుద్యోగభృతి,20లక్షల ఉద్యోగాల హామీలు ఇచ్చారు.ఏడాది అవుతున్నా ఇప్పటి వరకూ ఒక్క నిరుద్యోగికి కూడా భృతి ఇవ్వలేదు.బడ్జెట్లో కేటాయింపులు చేయలేదు.ఇక 20లక్షల ఉద్యోగాల ఉసేలేదు అన్నారు. ఈరోజున కూటమి నేతలు ఏడాదిని పండుగలా జరుపుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు అనినిరుద్యోగ భృతి వంటి హామీలు నెరవేర్చనందుకు వేడుకలు జరుపుకోవాలా? వైయస్ జగన్ కంటే మిన్నగా సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని హామీఇచ్చి వెన్నుపోటు పొడిచినందుకు వేడుకలు జరుపుకోవాలా? అని ప్రశ్నించారు. ఏనాడూ సంక్షేమ కార్యక్రమాల గురించి పట్టించుకోని డిప్యూటీ సిఎం జనం బాధలుపడుతుంటే,ఒక పండుగలా వేడుకలు చేయాలని ఎలా అంటారు?ఆయనే సెలవివ్వాలిఅలోచించండి, ఏది ప్రజా ప్రభుత్వం? ఏది దగా ప్రభుత్వం అంటూ మోదుగుల ధ్వజమెత్తారు. 'ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని గాలికి వదిలేశారు అన్నారు. ఇచ్చిన వాగ్దానాల అమలు చేయకుండామహిళలు, రైతులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాలకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు అని మోదుగుల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జితన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ సూపర్-6 పథకాలు ఇస్తానని జనాల్ని నమ్మించి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఒక్క పథకం కూడా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి పాలనను నిలదీస్తూ వెన్నుపోటు దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచాడు, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్క రోజు కూడా ప్రజా సంక్షేమం గురించి ఆలోచించలేదు అన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజలకు ఎన్ని మంచి పనులు చేసినా వాటిని చంద్రబాబు దుర్మార్గంగా చిత్రీకరించారనీ. చెప్పిన హామీని ఒక్కటైనా నెరవేర్చారా అని చంద్రబాబును ప్రశ్నించారు, వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేశారు అని చంద్రబాబుకువైఎస్ జగన్ పై ఉన్న కోపాన్ని ప్రజలపై చూపిస్తున్నారు అని అన్నారు. అధికారాన్ని అనుభవించడం కోసమే గత ఏడాదిగా చంద్రబాబు పని చేశారని ఎద్దేవా చేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి..రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేసు అప్పీల్ ఉపసంహరిస్తూ

### జీవో విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేసిన

### కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణలి


### తుని ఘటనలో మాపై వచ్చిన అభియోగాలు నిరూపితం కాలేదు.

### ఎవరో అరాచక శక్తులు చేసిన పనికి ఉద్యమ నాయకులపై పెట్టడం సరికాదని ఆనాడే కేసు కొట్టివేశారు.



**రావులపాలెం జూన్ 4 మనం న్యూస్.** ఎన్నో సార్లు కోర్టు వాయిదాలకు వెళ్ళామని 2016 తుని ఘటనలో మాపై వచ్చిన అభియోగాలు నిరూపితం కాలేదని అరాచక శక్తులు చేసిన పనికి ఉద్యమ నాయకులపై కేసులు సరికాదని కేసులు కొట్టేవేశారని కాపు ఉద్యమ నేత. జేఏసి నాయకులు ఆకుల రామకృష్ణ అన్నారు. కాపు రిజర్వేషన్ పోరాటంలో భాగంగా 2021లో తునిలో జరిగిన రైలు దగ్ధం కేసులో తనతో పాటు 42 మందిపై రైల్వే శాఖ పెట్టిన కేసుపై అప్పీలు చేస్తూ జారీ చేసిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడం పట్ల ఉద్యమ నేత ఆకుల రామకృష్ణ హర్షం వ్యక్తం చేసారు. ఈ విషయంలో తక్షణం స్పందించి జీవో జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆకుల మాట్లాడుతూ కాపు ఉద్యమంలో 2021లో తమపై రైల్వే శాఖ పెట్టిన కేసుకు సంబంధించి పలు మార్లు కోర్టు వాయిదాలకు హాజరయ్యామన్నారు. అయితే ఆ ఘటనలో తమపై పెట్టిన అభియోగాలు నిరూపితం కాలేదని, ఎవరో అరాచక శక్తులు చేసిన పనికి ఉద్యమ నాయకులపై కేసులు పెట్టడం సరికాదని ఆనాడు కేసు కొట్టివేసారన్నారని రామకృష్ణ అన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం హైకోర్టులో తిరిగి అప్పీలుకి వెళ్ళినట్టు తెలియడంతో తామంతా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, వెంటనే దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే అప్పీలు ఉపసంహరణ చేస్తూ జీవో నెంబర్ 869ని జారీ చేసేలా చర్యలు తీసుకున్నారని ఆయన తెలియజేశారు. ఈ నిర్ణయంతో ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ న్యాయం జరిగిందని, దీన్ని చారిత్రాత్మక విజయంగా భావిస్తున్నామని రామకృష్ణ పేర్కొన్నారు. ఏమైతే సమస్యలు ఉన్నాయో వాటిపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్ ఫలాలు అందేలా కోరతామని, గతంలో ఐదు శాతం రిజర్వేషన్లు కాపులకు అమలు చేసే అవకాశం వచ్చినా పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు ఈ అంశంపై రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులు నందం వీర వెంకట సత్యనారాయణ, జక్కంపూడి వెంకటస్వామి, నందం కాశీ విశ్వనాథ్, ఆకుల భీనేశ్వరరావు, సాధనాల సత్యనారాయణ, నందం సూరిబాబు, కె. అమ్మన్న, విళ్ల రాము, రాచకొండ సతీష్ కాపు సంఘం నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పిడ ఇరగడైన వైసీపీ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం






**గొల్లప్రోలు జూన్ 4 మనం న్యూస్ :** గొల్లప్రోలు పట్టణ పరిధి జనసేన పార్టీ నాయకులు కడారి తమ్మయ్య నాయుడు ఆధ్వర్యంలోఇదిమంచిప్రభుత్వం కార్యక్రమం బుధవారం రాత్రి నిర్వహించారుఈకార్యక్రమానికి జనసేన పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొనిఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు కడారితమ్మయ్య నాయుడు జన సైనికులు గొల్లప్రోలుజనసేనపార్టీకార్యాల యం నుండి ర్యాలీగా బయలుదేరి నగర శివారులకు మెయిన్ రోడ్డుపై ర్యాలీగా బయలుదేరి జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జన సైనికులు వీధి వీధినా నినాదాలు చేసుకుంటూ అంబరాన్ని అంటే విధంగా సంబరాలు జరుపుకున్నారు అలాగే మెయిన్ రోడ్ రామాలయ 0 విద్యుత్ దీపాలతో అలంకరించి సీతారామ స్వామి వారి సన్నిధిలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేరుమీద ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు రామాలయం ప్రాంగణం చుట్టూ ప్రమిదలు వెలిగించారు అలాగే గొల్లప్రోలు మెయిన్ రోడ్డు దీపాల అలంకరణతో దీపావళిని సంతరించుకుంది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జనసేన పార్టీ కార్యకర్తలు.కమిళవీరబాబు వెన్న శ్రీను పెద్దిశెట్టిఅర్జున దమ్మాల గణేషు తదితర జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని వాడ వాడలా తిప్పుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జగన్ రాక్షస పాలనకు చరమగీతం పాడి నేటికీ సంవత్సరం పూర్తి

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్యామ్ చంద్రశేఖర్



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 4 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జంగారెడ్డిగూడెంలో కూటమి నేతలు సంబరాలు జనం అంతా ఒకవైపు జగన్ ఒకవైపుగా నిలబడి రాక్షస పాలనకు చరమగీతం పాడి కు కుటమనీ అధికారంలోకి తెచ్చి సంవత్సరం అయిన సందర్భంగా ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన నేతలు వెన్నుపోటుకుబ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అని అందుకే ప్రజలు బుద్ధి చెప్పారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్యామ్ చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. అభివృద్ధిసంక్షేమం రెండు కళ్ళుకుటమి ప్రభుత్వం పని చేస్తుంది అని నేతలు తెలిపారు.

# జే ఆర్ సి -విశ్వభారతి డిగ్రీ కాలేజీ విద్యార్థులు ఇన్ఫోసిస్ వారి రోబోటిక్స్ ట్రైనింగ్ సెంటర్ సందర్శన

### ఐ ఓ టి (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) పై విలువైన అవగాహన



**జగ్గయ్యపేట జూన్ 4 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో విశ్వభారతి డిగ్రీ కాలేజీ, జగ్గయ్యపేటకు చెందిన బి.ఎస్సి కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు నగరంలోని ప్రముఖ ఇన్ఫోసిస్ రోబోటిక్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ఒక కీలకమైన అంశమైన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐ ఓ టి) పై అమూల్యమైన అవగాహన పొందామని హర్షం వ్యక్తం చేశారు. విశేషంగా ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సాఫ్ట్వేర్ మరియు హార్డ్వేర్ ఇంటిగ్రేషన్పై ప్రాక్టికల్ డెమోలు చూపించడంతోపాటు, ఇంటర్నెట్ ఆధారంగా సెన్సార్లు, మైక్రోకంట్రోలర్లు, డేటా ట్రాన్స్మిషన్ విధానం వంటి అంశాలపై విపులమైన వివరణ ఇవ్వటం తమ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులు అన్నారు. ఐ ఓ టి సాంకేతికత ద్వారా ఎలా స్మార్ట్ హోమ్లు, ఆటోమేటెడ్ ఫ్యాక్టరీలు, హెల్త్ మానిటరింగ్ సిస్టమ్లు పనిచేస్తాయో విద్యార్థులకు ఈ సందర్భంగాప్రత్యక్షంగా చూపించడం జరిగింది. విద్యార్థులు సాంకేతిక ప్రపంచంలో ఐ ఓ టి ఉన్నత అవకాశాలను గమనించి, తమ భవిష్యత్ కెరీర్ ను ఈ రంగంలో నిర్మించుకునే ప్రేరణ పొందా మనీ తెలిపారు. విశ్వభారతి డిగ్రీ కాలేజీ ఎప్పుడూ విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ కల్పించే దిశగా ముందుండే ఒక విద్యా సంస్థగా నిలుస్తుందనీ విశ్వభారతి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కే ఎన్ రమేష్, వైస్-ప్రిన్సిపాల్ జె. తిరుపతి రావు, ఇన్ఫోసిస్ టెక్ ఎక్స్పర్ట్ భాను, కళాశాల కంప్యూటర్ అధ్యాపకులు చెన్నారావు, సుదర్శన్, ఈశ్వర్ తదితరులుపాల్గొన్నారు.

# డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కోసం డిఆర్డిఓ డీజే ఆర్ జోషి తో కలిసి భూములు పరిశీలించిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్



**జగ్గయ్యపేట జూన్ 4 మనం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కొరకు జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వేదాద్రి, జయంతి పురం గ్రామాలలో భూములను డిఆర్డిఓ డీజే ఆర్ జోషి మరియు ఏపీఐఐసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో భూములను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలిం చారు. అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు బుధవారం డి జే ఆర్ జోషి తో కలిసి క్షేత్రస్థాయిలో భూములు పరిశీలించడం జరిగిందని భూములలో సాయిల్ టెస్టింగ్ కూడా చేయాలని మరల 15 రోజులలో సంబంధిత డిపార్ట్మెంట్ వాళు వచ్చి మరికొన్ని పరిశీలనలు చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా డిఫెన్స్ క్లస్టర్ పెట్టడం వల్ల జగ్గయ్యపేట నియోజకవర్గం యువతకి ఉపాధి కలుగుతుందని చిన్న పరిశ్రమల అభివృద్ధి కూడా ఉంటుందని, క్షేత్రస్థాయిలో అంత త్వరగా అధికారులు రావడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. డిఫెన్స్ క్లస్టర్ కోసం కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, ఎంపీ కేసినేని శివనాథ్ కి, మంత్రివర్యులు నారా లోకేష్ కి మరి ఒకసారి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ ఎస్ ఎస్ ప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ ఏపీఐఐసి బాబ్జి, జెడ్ ఎం నాగార్జున రెడ్డి, ఆర్డీవో బాలకృష్ణ, తాసిల్దార్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ లో వేదాంతు విధ్యార్థి దక్ష్ కి జాతీయస్థాయి 15 ర్యాంకు




**గాంధీనగర్ జూన్ 4 మనం న్యూస్ :** భారత దేశంలో ఉన్న జె ఈ ఈ తయారీ ప్లాట్ఫామ్ లలో అగ్ర హామీగా ఉన్న వేదాంతు విద్యాసంస్థ తాజాగా విడుదలైన జేఈఈ అడ్వాన్సడ్ 2025 లో ఫలితాల్లో ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వేదాంతు సహ వ్యవస్థాపకులు %ఱ% విద్యావేత్తల అధిపతి ఆనంద్ ప్రకాష్, వంశీకృష్ణ మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో బెంగుళూరు కి చెందిన వేదాంతు విద్యార్థి దక్ష్ తయలియా ఇండియా మొత్తం లో 15 ర్యాంక్ ని సాధించారని చెప్పారు. గణితం లో 120 మార్కులు స్కోర్ చేసి కర్ణాటకా రాష్ట్రం లో మొదటి ర్యాంక్ తో నిలిచాతన్నారు. వేదాంతు యొక్క 3 సంవత్సరాల లాంగ్ టర్మ్ బ్యాచ్ కి చెందిన విద్యార్థి దక్ష్ తో పాటూ గోరఖ్పూర్ నుంచి వచ్చిన ప్రఖర్ సింగ్ కూడా ఆల్ ఇండియా స్థాయిలో 92 వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. వీరు మాత్రమే కాకుండా జేఈఈ లో వేదాంతు విద్యార్థులు 8 మంది టాప్ 100లో, 20 మంది టాప్ 500లో, 83 మంది టాప్ 5,000లో స్థానం సంపాదించారన్నారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానంలో వేదాంతు విద్యార్థులు మంచి ప్రతిభ చూపారన్నారు. వేదాంతు దాని ఆఫ్లైన్ లెర్నింగ్ సెంటర్( వీఎల్ సీ )లను ఇండియా అంతటా విస్తరించిందన్నారు. ఈ కేంద్రాలు మంచి చదువు ని, నిర్మాణాత్మక కార్యక్రమాలు, సాంకేతికతతో కూడిన వాతావరణంలో లోతైన మార్గదర్శకత్వం ఎల్ వాటి ప్రధాన భాగంలో అత్యధిక వ్యక్తిగత శ్రద్ధ, వారి మొదటి పూర్తి విద్యా కార్యక్రమాల్లో అద్భుతమైన ఫలితాలను అందిస్తున్నాయన్నారు.

# ఇసుక ఓపెన్ రీచ్ ర్యాపులు మూసివేత



**తాళ్లపూడి, 4 జూన్ మనం న్యూస్ :** ఇసుక ఓపెన్ రీచ్ లలో అక్టోబర్ 15 వరకు ఎటువంటి తవ్వకాలు చేయటానికి అనుమతులు లేవని కొవ్వూరు ఆర్డీవో రాణి శుష్మిత పేర్కొన్నారు. ఆమె తాళ్లపూడి మండలంలోని తాడిపూడి రీచ్ లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం బోట్ మెన్ సొసైటీ రీచ్లు తప్ప ఓపెన్ రీచ్ లన్నిటిని మూసివేసినట్లే అని పేర్కొన్నారు. పరిశీలన అనంతరం ఆమె సిబ్బంది తో మాట్లాడుతూ, మూసి వేసిన రిచల వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టాలని, స్నానాలకు నిషేధమన్న బోర్డ్ లు పెట్టాలని ఆదేశించారు. తాళ్లపూడి తహసీల్దార్ మోహన భారతి, ఆర్ ఐ రామకృష్ణ, వి.ఆర్.ఓ లు.పాల్గొన్నారు.

మనం

గురువారం 05 - 06 - 2025

# ఏడాది కాలంలో ఎమ్మెల్యే యార్లగడ్డ కృషి ప్రశంసనీయం

యార్లగడ్డ అభిమాని నూలు నరసింహారావు





**హనుమాన్ జంక్షన్, విజయవాడ :జూన్ 4 మనం న్యూస్ :** గన్నవరం ఎమ్మెల్యేగా యార్లగడ్డ వెంకట్రావ్ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆయన అభిమాని హనుమాన్ జంక్షన్ కు చెందిన నూలు నరసింహారావు కరపత్రాలు ముద్రించి విడుదల చేశారు. గన్నవరం ఎమ్మెల్యేగా వెంకటరావు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ కరపత్రంలో వివరించారు. నియోజకవర్గంలోని పోలవరం కాలువ పరివాహక ప్రాంతంలో రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు రూ 1.25 కోట్ల సొంత నిధులతో మోటార్లను కొనుగోలు చేసి రైతులకు ఉచితంగా ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. అరాచకాలు అక్రమాలకు నిలయమైన గన్నవరం నియోజకవర్గాన్ని ప్రశాంతంగా ఉంచేందుకు కృషి చేస్తానన్న యార్లగడ్డ ఆ దిశగా చేస్తున్న ప్రయత్నాలను కరపత్రంలో సోదాహరణంగా వివరించారు.గన్నవరం దశ దిశ మార్చేందుకు యార్లగడ్డ చేస్తున్న కృషిని ఈ కరపత్రంలో వివరించడంతోపాటు నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు పారిశ్రామిక అభివృద్ధికి యార్లగడ్డ చేస్తున్న శ్రమను ఇందులో పొందుపరిచారు. మల్లవల్లి పారిశ్రామిక వాడ వరకు పున్నర్ వైభవం తీసుకొచ్చేందుకు యార్లగడ్డ పడుతున్న తపనను ఈ కరపత్రంలో ముద్రించారు. ఈ సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యార్లగడ్డ అభిమాని నూలు నరసింహారావు, డీసీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ,, కోనేరు సందీప్ లు కరపత్రాలను యార్లగడ్డ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# కూటమి ప్రభుత్వానికి ఏడాది కాలం పూర్తి

## కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, బాణ సంచాలు కాల్చి సంబరాలు చేసుకొన్నా కార్యకర్తలు.





**రావులపాలెం జూన్ 04 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి అయిన సందర్భంగా రావులపాలెంలో మండల టీడీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ క్యాంప్ ఆఫీస్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి.ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధికశంఖ్యలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజలకు న్యాయం చేసి, అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. ఇవేమి వైస్సార్సీపీ నాయకులకు కనిపించడం లేదని, అభివృద్ధిపదంలో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరదం పడుతుంటే చూడలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. తెలుగుయువత జిల్లా కార్యదర్శి చిలువూరి సతీష్ రాజు మాట్లాడుతూ, జూన్-4 న వైస్సార్సీపీ పార్టీ నాయకుడు వెన్నుపోటు దినం గా జరుపుకోవాలని పిలుపునిచ్చారని కార్యకర్తలైనా ఆయనకు చెప్పండి వెన్నుపోటు అంటే అధికారం కోసం, పదవుల కోసం సొంత చిన్నాన్నను చంపాడు కదా అది వెన్నుపోటు అని, ఆస్తుల కోసం తోడపుట్టిన చెల్లిని, కన్నా తల్లిని మోసం చేసాడు కదా దాన్ని వెన్నుపోటు అంటరాని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో కనీసం 11 సీట్లు గెలిపించారాని, ఇలాగే ప్రజలను వెన్నుపోటుదారులంటూ అవమానపరిచే విధంగా మాట్లాడితే తరువాత డిపాజిట్లు కూడా రాకుండా చేస్తారని తెలిపారు. ఈ వేడుకల్లో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, బాణ సంచాలు కాల్చి కార్యకర్తలు సంబరాలు జరిపూకున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, కేత శ్రీనివాస్, మాసాబత్తుల ఆనందరావు, కాసా సాగర్, కొవ్వూరి అచ్చిరెడ్డి, నందం సత్యనారాయణ, దాట్ల రాకేష్ వర్మ, పసుపులేటి రాధాకృష్ణ, వైట్ల రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెం లో ఘనంగా వెన్నుపోటు దినం

## కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డిలి

## కొత్తపేట నియోజకవర్గ నలుమూలల నుండి వేలాదిగా విచ్చేసిన వైసీపీ శ్రేణులు.

## దిష్టి బొమ్మ దహనానికి యత్నం, అడ్డుకొన్న పోలీస్ సిబ్బంది.





**రావులపాలెం జూన్ 4 మనం న్యూస్ :** వైస్సార్సీపీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రావులపాలెంలో ఘనంగా వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో రావులపాలెం లో జరిగిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి నియోజవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు. రావులపాలెం పార్టీ కార్యాలయం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్లకార్డులతో ప్రభుత్వంపై నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, ప్రజల పక్షాన నిలబడ్డానికి రాష్ట్రంలో అప్పుడు, ఇప్పుడూ, ఎప్పుడూ ఉండే ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఒక్కడేనని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తుంగలోకి తొక్కరన్నారు. రాష్ట్రంలో తల్లికి వందనం లేదు కానీ నాన్నకు ఇంధనం మాత్రం వాడ వాడలా ఫుల్లుగా దొరుకుతుందన్నారు. వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా మహిళలకు పెద్దపీట వేస్తూ అన్ని వర్గాలకు పథకాలు అందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేసేవారని, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటివరకు ఏ ఒక్క మహిళకైనా ఏ పథకాన్ని అయినా అందించారా అని ప్రశ్నించారు. బలహీనవర్గాల్లో 50 సంవత్సరాలు దాటిన మహిళలకు సంవత్సరం పాలన పూర్తయిన నేపథ్యంలో ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారని నిలదీయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



**తాళ్లపూడి, జూన్ 4 మనం న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికులుగా పనిచేస్తున్న వంట వారు వాళ్ళ సహాయకులు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మలకపల్లి నందు జరిగిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో నిరసన గళం వినిపించారు. ఈ సందర్భంగా శిక్షణ కొద్దీ సేపు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. బయటి మార్కెట్లో ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. గ్యాస్ బండలు ప్రభుత్వమే సరఫరా చేయాలని, జీతాలు పెంచాలని, జీతాలు, కుకింగ్ సొమ్ము ప్రభుత్వం చాలా ఆలస్యంగా చెల్లిస్తుందని అందువల్ల వడ్డీల భారం భరించలేక పోతున్నామన్నారు. అందువల్ల ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాటి భాగ్యవతి, కృష్ణ కుమారి, భవాని, ఎస్ సీత, బి.వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

# వైసిపి వెన్నుపోటు రాజకీయాలపై గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఫైర్

గుడివాడ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే చేసిన వెన్నుపోటుపై సమాధానం చెప్పగలరా?

కుప్పంలో చంద్రబాబు గెలిస్తే బూట్లు తుడుస్తానన్న వ్యక్తి....ఏడాదిగా ఎక్కడికి పారిపోయాడు?

చేసిన తప్పులకు సిగ్గు తెచ్చుకొని పశ్చాత్తాప పడాల్సింది పోయి...ఇంకా నీచ రాజకీయాలేంటి

గుడివాడలో అరాచకాలు, దుర్మార్గాలకు...ఇదే రోజున ప్రజలు మౌనంగా చెప్పిన గుణపాటమే కూటమి విజయం

కూటమి ప్రభుత్వంలో గుడివాడకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తాను...



**గుడివాడ ,జూన్ 6, మనం బ్యూరో :** వెన్నుపోటు అంటూ నిరసనలు చేస్తున్న వైకాపా వాళ్లు.... 20 ఏళ్లుగా గుడివాడ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే చేసిన మోసపూరిత, వెన్నుపోటు రాజకీయాలపై సమాధానం చెప్పగలరా అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రశ్నించారు. వైసీపీ నిరసనలపై ఎమ్మెల్యే రాము ఫైర్ అయ్యారు. అధికారంలో ఉన్నన్ని రోజులు వ్యవస్థలన్నిటిని సర్వనాశనం చేసిన వ్యక్తులు, ఇంకా సిగ్గు తెచ్చుకోకుండా రోడ్లపైకి వచ్చి డ్రామాలాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పంలో చంద్రబాబు గెలిస్తే బూట్లు పాలిష్ చేస్తా అంటూ ప్రగల్బాలు పలికిన మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు ఎక్కడికి పారిపోయాడన్నారు. గుడివాడలో మాజీ ఎమ్మెల్యే ఆయన అనుచరులు చేసిన అరాచకాలు దుర్మార్గాలకు ఇదే రోజు ప్రజలు మౌనంగా చెప్పిన గట్టి గుణపాటమే కూటమి విజయమని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడలో అరాచక రాజకీయాలకు ఏడాది క్రితమే కాలం చెల్లిపోయిందని, గుడివాడ అభివృద్ధిని ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే సహించే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే రాము హెచ్చరించారు. కూటమి నేతలందరం సమిష్టిగా పనిచేస్తూ గుడివాడ ప్రగతి కోసం కష్టపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. కడప మహానాడులో పాల్గొన్న నాకు రాష్ట్రం నలుమూలలకు చెందిన టిడిపి శ్రేణులు ప్రత్యేకంగా వచ్చి అభినందనలు తెలిపారని... ఇది గుడివాడకు దక్కిన గౌరవంగా తాను భావిస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు. కూటమి సమష్టి విజయంతో వైసీపీ కకావికలం అయిపోయిందనీ.... ఇంకా ఏదో చేద్దామని వారు చేస్తున్న ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లో ఫలించవని ఎమ్మెల్యే రాము మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణస్వీకార సభ వేదికపై ఉద్ఘాటించారు.

# పేద విద్యార్థుల ప్రతిభకు - ప్రాఫిట్ షూ కంపెని ప్రోత్సాహక పురస్కారాలు



**గాంధీనగర్ జూన్ 4 మనం న్యూస్:**ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులు మెరిసిన మట్టిలో మాణిక్యాలు అని ఎమ్మెల్యే లు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం హనుమాన్ పేటలోని ప్రాఫిట్ షూ కంపెనీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రాఫిట్ షూ కంపెని సమాజ సేవా కార్యక్రమంలో భాగంగా తెలుగు రాష్ట్రాలలోని ప్రతి జిల్లా స్థాయిలో 2024 -2025 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ ఘనపరచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను, ప్రధాన ఉపాధ్యాయులను గుర్తించి వారిని ఆత్మీయంగా సత్కరించి ప్రోత్సాహ బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామమోహన్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావులు పాల్గొనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మెరిసిన ఈ విద్యాకుసుమాలు సమాజంలో ప్రతి ఒక్కరికి ఆదర్శం అని, విద్య ద్వారానే సమాజ స్థితిని,గతిని మార్చవచ్చని తెలిపారు. అలాగే ఇలాంటి బృహత్తర కార్యానికి శ్రీకారం చుట్టిన ప్రాఫిట్ షూ కంపెని అధినేత బి.ఎస్ కోటేశ్వరరావు అందరికీ ఆదర్శం అని తెలిపారు.ఎమ్మెల్యే ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ పేదరికం అభివృద్ధికి అడ్డం కాకూడదని, కష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. నేడు ఉన్న స్థితిలో ఉన్న వారందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి మారని గుర్తు చేశారు. అలాగే ఎంత చక్కని ప్రతిభకు ప్రోత్సాహం అందించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను అభినందించారు.ప్రాఫిట్ షో కంపెనీ సమాజా సేవలో ప్రతి సందర్భంలో ముందుంటుందని కరోనా, హుదూద్ తుఫాను, బుడమేరు వరద వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సమాజంలో మేము సైతం అంటూ ప్రత్యేకమైన స్థానంలో వారు సమాజ సేవ కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ ఉండటం గర్వించదగ్గ విషయమని తెలిపారు.అంతేకాకుండా బిఎస్ కోటేశ్వరరావు బాలల హక్కుల పరిరక్షణ కోసం ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ద్వారా చేస్తున్న సేవలను అభినందించారు. ప్రాఫిట్ షూ కంపెని మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ డైరెక్టర్ బిఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ అవరోధాలను అధిగమించి విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ప్రభుత్వం తోపాటుగా తన వంతు బాధ్యతగా ప్రాఫిట్ షూ కంపెని తరపున ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. విద్యా సమాజ మార్పుకు నాంది అని తెలిపారు. విజయవాడ నగర ప్రముఖులు డాక్టర్ కామినేని పట్టాభి రామయ్య మాట్లాడుతూ ప్రతిభావంతులకు అండగా ప్రభుత్వం మరియు ప్రాఫిట్ షూ కంపెని ఉండటం సంతోషకరమైన విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయవాడ డివిజన్లోని నాలుగు మండలాల్లో ప్రథమ,ద్వితీయ, తృతీయ,స్థానంలో ఉత్తీర్ణత సాధించిన 15 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆత్మీయంగా సత్కరించి జ్ఞాపిక, సర్టిఫికెట్ మరియు కళాశాల బ్యాగు,లంచ్ బాక్స్,వాటర్ బాటిల్, ఓ విజేత ఆత్మ కథ పుస్తకం,నోట్ బుక్స్ ఇతర విద్యా ప్రోత్సాహ బహుమతులు అందించడం జరిగింది.తదనంతరం విద్యార్థులను ప్రోత్సహించి ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను 20 మందిని గుర్తించి వారిని అభినందించి ఆత్మీయంగా సత్కరించి వారికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.

# జగ్గంపేటలో శాంతయుతంగా జరిగిన వెన్ను పోటు దినం నిరసన కార్యక్రమం



తోటనరసింహం

**జగ్గంపేట. జూన్ 4. మనం న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు వెన్నుపోటు దినంగా వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా పిలుపు ఇవ్వడం జరిగిందని, దీనిలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించడం జరిగిందని జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం అన్నారు. బుధవారం జగ్గంపేట శివారు కోనేటి వీధి వద్ద నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా చెవిలో పువ్వులు పెట్టుకొని బయలుదేరారు. నాలుగు మండలాల నుంచి భారీ స్థాయిలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం ఎన్నికల ముందు చాలా ఆబద్ధపు హామీలు ఇవ్వడం జరిగిందని, ప్రజలు వాటిని నమ్మి ఓట్లు వేయడం జరిగిందన్నారు. అనేక రకాల ఆబద్ధపు కూడిన హామీలు ఇవ్వడం జరిగిందని, వారికి దమ్ము, ధైర్యం ఉంటే అమలు చేయాలన్నారు. సూపర్ 6 లో ఫించన్ విధానం ఒకటే అమలు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం ఏమైంది.? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి నెలకు రూ. 3వేలు ఇస్తామన్నారని చెప్పారన్నారు. మహిళలు 18 సంవత్సరాలు దాటిని వారికి నెలకు 1500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. రైతాంగానికి పెట్టుబడికి 200వేలు ఇస్తామని ఏమైందన్నారు. మీరు ఏ రకంగా వెన్నుపోటు పొడిచి టిడిపిలోకి వెళ్లారో జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు అందరికీ తెలుసు అన్నారు. అప్పుడు తాను ఎంపీగా ఉన్నామన్నారు. జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జగన్ కి వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. ఒక పార్టీ గుర్తు పై గెలిచి వేరే పార్టీలోకి వెళ్లడం వెన్నుపోటు కాదా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ తోట శ్రీ రాంజీ,జగ్గంపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా. టౌన్ అధ్యక్షులు కాపరపు ప్రసాద్. తోట బాబ్జి,జగ్గంపేట నియోజకవర్గ వాణిజ్య విభాగ%శీ% అధ్యక్షులు కరుటూరి వీర్రాజు.కాకినాడ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు రఘురాం గండేపల్లి వైసిపి మండల అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి . గండేపల్లి మండల అధ్యక్షులు చలగల దొరబాబు.గోకవరం మండల పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు. రామకుర్తి మూర్తి. గోకవరం ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు , నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుల్ల ఏడుకొండలు,కిర్లంపూడి పార్టీ అధ్యక్షులు పెనుగాటి రాజేష్,రామకుర్తి జగాలు. సప్ప రఘు. వరుపులు సూరిబాబు కరుటూరి శ్రీనివాస్. తోట అయ్యన్న. గుర్రం మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు గొడ్డలి జగన్మోహన్ రెడ్డి?



**కైకలూరు, జూన్ 4, మనం న్యూస్ :** వెన్నుపోటు గొడ్డలి వేటు జగన్మోహన్ రెడ్డి పేటెంట్ హక్కు అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ పార్టీ జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు దినంతో చేసిన కార్యక్రమాలను చూసి రాష్ట్ర ప్రజలు సిగ్గుపడుతున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని రంగాలను నిర్వీర్యం చేసి రాష్ట్ర అభివృద్ధి 20 సంవత్సరాల వెనక్కి నెట్టారని తెలిపారు. గత గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టి గడచిన సంవత్సర కాలంలో అనేక రకాల పరిశ్రమలను తీసుకొచ్చి రాజధాని అభివృద్ధి పోలవరం ప్రాజెక్టులను అభివృద్ధి పరుస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెన్షన్లు పెంపు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు మెగా డీఎస్సీ అమలు చేస్తూ నిర్వీర్యమైన రోడ్లను నిరంతర అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అలాగే మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేసి మత్స్యకారులకు వేట నిషేధి కాలంలో ఇచ్చే జీవనభృతిని 20వేలుకు పెంచి 259 కోట్లు ఆర్థిక సాయం అందించారని తెలిపారు. మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్లా రాజు మాట్లాడుతూ 203 అన్నా క్యాంటీన్ తెరిపించి పేదల ఆకలి తీరుస్తున్నారని అలాగే కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు 990 కోట్లు కేటాయించారని మరో 4500 కోట్లతో పంచాయితీ రోడ్లు మరియు వివిధ పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తిరుమాని గోపాలకృష్ణ, మోకా రాంబాబు, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, ఒడుగు గణపతి, తిరుమాని చిన్నికృష్ణ, తిరుమల శెట్టి నాగరాజు, బొడ్డ వెంకటేశ్వరరావు, వాతాడి రాంబాబు, కోపనాతి శంకర్, పొన్నాల తాతారావు, తిరుమాని వీర్రాజు.పొన్నాల తాతారావు.తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలోని పలు రేషన్ డీలర్ల దుకాణాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

-ఎస్.ఇలక్కియ



**విజయవాడ జూన్ 4 మనం బ్యూరో:** అత్యంత పారదర్శకంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని. అందులో భాగంగా బుధవారం జిల్లాలోని పలు రేషన్ దుకాణాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జాయిన్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా కార్డుదారులకు రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయడం జరుగుతోందని. దివ్యాంగులు, 65 ఏళ్లపైబడిన వృద్ధులు చౌక ధరల దుకాణాలకు రావొద్దని.వారి ఇళ్లకే డీలర్లు వచ్చి సరుకులు అందజేస్తారని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.విజయవాడలోని సీతారాంపురం ఎల్వీ శాస్త్రి వీధిలోని 65 ఏళ్ల పైబడిన కార్డుదారుని ఇంటికే డీలరు వెళ్లి సరుకులు అందించే ప్రక్రియలో జేసీ ఇలక్కియ పాల్గొన్నారు. అనంతరం 225 నంబరు రేషన్ దుకాణాన్ని తనిఖీచేసి, సరుకుల పంపిణీ స్థితిగతులను పరిశీలించారు. సమాచారంతో కూడిన డిస్ప్లే బోర్డులను, క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ ఇచ్చేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతినెలా 1వతేదీ నుంచి 15వ తేదీలోగా కార్డుదారులకు సరుకులు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని. అదేవిధంగా దివ్యాంగులు, 65 ఏళ్లపైబడిన వృద్ధులకు అయిదో తేదీలోగానే ఇళ్లవద్దే రేషన్ అందించడం జరుగుతుందని, ఆందోళన చెందవద్దని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ - 2 ఏఎస్‌వో వి.శ్రీనివాసులు, సెంట్రల్ తహసీల్దార్ ఎం.వెంకటరామయ్య, ఆర్ఐలు భగీరథ, మణికంఠ, కృష్ణ, వీఆర్‌వోలు ఉన్నారు.

## రేషన్ కోసం 5 కిలోమీటర్లు వెళ్ళాలి



**తాళ్లపూడి, జూన్ 4 మనం న్యూస్:** తాళ్లపూడి మండలం లోని పలు గ్రామాల వారికి మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల్ దూరంగా సురయ్యపేట వద్ద ఇచ్చారు. స్వంత ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు కట్టించి ఇచ్చారు. వేరు వేరు గ్రామాల నుంచి వెళ్లిన వారందరు ఇల్లు కట్టుకుని అక్కడే నివాసాలు వుంటున్నారు. కానీ వారి రేషన్ కార్డులు మాత్రం ఏ ఉరివారివి అక్కడే ఉన్నాయి. దీని వల్ల రేషన్ తీసుకోవటం కోసం స్వంత గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. దీని వల్ల అదనంగా ప్రతి నెలా 2 నుంచి 3 వందలు ఖర్చు అవుతోందని మహిళలు వాపోతున్నారు. అధికారులు స్పందించి రేషన్ సరుకులు వారున్న ప్రాంతానికి దగ్గరలో పంపిణీ చేయలనీ కోరుతున్నారు.

## మధ్యాహ్న భోజనం పిల్లలకు వరం



**తాళ్లపూడి, జూన్ 4 మనం న్యూస్:** ఈ నెల 12నుండి పాఠశాలలు తీరుస్తున్న నేపథ్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మికులకు, సహాయకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మలకపల్లి నందు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి వచ్చిన రాజమండ్రి డి ఈ ఓ ఆఫీసు ఏ డి 2 వెంకటరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకాన్ని విజయవంతం చేయడంలో వంటవారి పాత్ర చాలా ముఖ్యం అన్నారు. గతంలో వలె కాకుండా స్థానిక అలవాట్లకు అనుకూలంగా మెనూ మార్చడం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం అన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు, వంట కార్మికులు ఈ పథకం విజయవంతం చేయడంలో కీలకం అన్నారు. ఈ కార్యక్రమం లో వెంకటరాజుతో పాటు ఎం ఈ ఓ 1 బాలామణి, ఎం ఈ ఓ 2 నెహ్రూజి, మలకపల్లి, అన్నదేవరపేట కాంప్లెక్స్ చైర్మన్ లు శ్రీవాసవి, రాధిక ఉన్నారు

## పల్లంకుర్రు గ్రామ కమిటీ ఎన్నిక



**కాట్రేనికోన జూన్ 4 మనం న్యూస్ :** మండల పరిధిలోని పల్లంకుర్రు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సమావేశం బుధవారం పల్లంకుర్రు గ్రామంలో జరిగింది. ఈ సమావేశంలో నూతన గ్రామ కమిటీ కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులు గా ఇసుకుపట్ల వెంకటేశ్వ రరావు, ఉపాధ్యక్షులుగా వైదాడి పాండురంగ రావు, ప్రధాన కార్యదర్శి గా తానింకి శ్రీనివాస్, కార్యనిర్వాక కార్యదర్శులు గా విత్తనాల రాంబాబు, పులుగు సురేంద్రబాబు, సత్యవాడ రామస్వామి, సాధారణ కార్యదర్శులుగా మారిశెట్టి వెంకటేశ్వరరావు, మెల్లం సువర్ణజ్యోతి పలివెల నాగేంద్ర ప్రసాద్ కోశాధికారి గా పొత్తూరి వీర్రాజువర్మ లు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశం లో పల్లంకుర్రు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం



**అమలాపురం జూన్ 4 మనం ప్రతినిధి :** అమలాపురం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా అమలాపురం భట్నవిల్లి నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ గా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల తో కలిసి డి.ఆర్.ఓ రాజకుమారికి వినతిపత్రం అందించిన మాజీ మంత్రి పినిపే విశ్వరూప్,ఎం.ఎల్.సి లు కుడుపూడి సూర్యనారాయణ రావు బొమ్మి ఇజ్రాయెల్ వైసీపీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పినిపే శ్రీకాంత్. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు. వైసిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నానీ.నాయకులు గెద్దం సంపదరావు. గుత్తుల చిరంజీవి. మట్టపర్తి నాగేంద్ర. గోవ్వాల రాజేష్.నాతి శ్రీనివాసరావు. మోటూరి సత్యం కాపు. దొంగ చిన్న. విత్తనాల మూర్తి.కేతా భాను తేజ. గుమ్మల్ల సురేష్. రాజులపూడి మురళి. దాసరి డేవిడ్.నక్క సంపత్ పందిరి సుబ్బరాజు. జాన గణేష్ .కోనుగు గౌతమి. కొల్లాటి దుర్గాబాయి.మోల్లేటి కనకదుర్గ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంతోషమే సంక్రాంతి



**కైకలూరు, జూన్ 4,మనం న్యూస్ :** సుపరిపాలన మొదలై ఏడాది పూర్తయిన సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు చారిత్రాత్మక విజయం అనంతరం సమిష్టి కృషి తో రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రజల సంక్షేమమే అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం పరిపాలన ఇది మంచి ప్రభుత్వం అనే విధంగా సాగుతున్న నేపథ్యం లో సామాన్యుని సంబరాలు మొదలై సంవత్సరం అయింది అని తెలుపుతూ కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్ ( బాబి) ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లితో మన ముంగిళ్లను అలంకరించే సంక్రాంతిని తలపించే విధంగా లాంటి వేడుకలను విజయవంతంగా చేయడం మనందరి అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ, తోట లక్ష్మి, నల్లగోపుల చలపతి, మంగినేని రామకృష్ణ, తులసి పూర్ణచంద్రరావు, ఆటపాక బుజ్జి, పుప్పాల సూర్య ప్రకాష్, మెడికల్ షాప్ కృష్ణ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రాయితీ కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏపీయూడబ్ల్యూజే వినతి పత్రం...



**అమలాపురం జూన్ 4 మనం ప్రతినిధి :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థలలో ఎల్ కే జీ నుండి పదవ తరగతి వరకు చదువుకుంటున్న జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ ని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ అధ్యక్షుడు మండేల నాగ వెంకట ప్రసాద్ (బాబి) ఆద్వర్యంలో బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి కి వినతి పత్రం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ తో చర్చించి జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు కొర్లపాటి ప్రదీప్ కుమార్, యూనియన్ జిల్లా కోశాధికారి ఎంవి అబ్బాస్, సంయుక్త కార్యదర్శి ఏడిద దొరబాబు, సీనియర్ జర్నలిస్ట్, అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ, పరసా సుబ్బారావు, వి. గోవిందరావు, రంబాల నాగ సత్యనారాయణ, అరిగెల రుద్ర శ్రీనివాస్, దొమ్మేటి వెంకట్, సంసాని మురళి, వీకేఆర్ఎస్ శర్మ, దొరబాబు, ప్రసాద్, నాయుడు, శ్రీనివాస్, వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రంలోకూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

### ఏడాది పాలనలో ఎన్నో పథకాల అమలు

### జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు







**జగ్గయ్యపేట జూన్ 4 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో సుపరిపాలన నడుస్తోందని జనసేన పార్టీ నాయకులు అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదేశానుసారం జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని నియోజకవర్గ జనసేన పార్టీకార్యాలయం నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయ ప్రాంగణంలోవీర మహిళలు రంగవల్లులు తీర్చిదిద్దారు. జనసేన శ్రేణులు దీపాలు వెలిగించి, టపాకాయలు కాల్చి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి చేసుకోవడం సంతోషకరమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన సాగించిన వైసీపీ మూకలను రాష్ట్ర ప్రజలు తరిమివేసి ఏడాది పూర్తైందని గుర్తుచేశారు. అలాగే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై చేస్తున్న సుపరిపాలనకు ఏడాది పూర్తైందని అన్నారు. ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అనేక విజయాలను సాధించడంతో పాటు రాష్ట్రానికి రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్ట్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ తోపాటు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను సంవత్సర కాలంలోనే ప్రజలకి అందడం జరిగిందని తెలియజేశారు. పెన్షన్ల పెంపు, తదితర పథకాల అమలు నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు

### : కృష్ణ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ







**మచిలీపట్నం ,జూన్ 4, మనం బ్యూరో :** ఈనెల 5వ తేదీన గురువారం మసుల బీచ్ ఉత్సవాలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు సంబంధిత అధికారులతో కలసి మంగినపూడి బీచ్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు బీచ్ లో 80 అడుగుల అమరావతి ముఖద్వారం అసెంబ్లీ టవర్ స్వాగత తోరణం, నూరు అడుగుల జాతీయ పతాకం, రహదారి మార్గంలో, కలంకారి వస్త్రాలు ఫ్లెక్సీలు, జలచరాల ఆకృతులు కయాకింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ ఏర్పాట్లను పరిశీలించారు.దఅనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గురువారం ఉదయం అమరావతి ముఖద్వారం స్వాగత తోరణం ప్రారంభానికి, జాతీయ పతాకం ఆవిష్కరణకు, మధ్యాహ్నం జల క్రీడల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వైద్య శిబిరాలను వైద్యులు, కావలసిన మందులతో ఏర్పాటు చేశామన్నారు. అగ్నిమాపక వాహనం, అంబులెన్స్ ఏర్పాటు చేశామన్నారు.సముద్రంలో ఆడుకునే వారికి ఎలాంటి ప్రమాదం సంభవించకుండా లో టైడ్ హై టైడ్ తో గుంజలు నాటి బారికేడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, గజ ఈతగాళ్లను, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. జాతీయస్థాయి కయా కింగ్ క్రీడలను తొలిసారిగా మంగినపూడి బీచ్ లో నిర్వహిస్తున్నామని 25 రాష్ట్రాల నుంచి 25 జాతీయస్థాయి క్రీడాకారుల బృందాలు పాల్గొంటున్నాయన్నారు. అలాగే జాతీయస్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు సంబంధించి 20 క్రీడా బృందాలు పాల్గొంటున్నాయన్నారు. రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలలో 8 పురుషుల బృందాలు, నాలుగు మహిళా బృందాలు పాల్గొంటున్నాయన్నారు. జిల్లా ఎస్పీ గంగాధర్ రావు మాట్లాడుతూ మసులా బీచ్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రమాదాలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వాహనాల రాకపోకలకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఒకవైపు దారి మళ్లింపు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఎస్పీ వెంట మెప్మా పీడీ సాయిబాబు ఆర్డిఓ కే స్వాతి డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి తహసిల్దారు హరినాథ్. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.


# రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా ఆరోగ్యానికి బూస్ట్, జుట్టు, చర్మం అందం రెట్టింపు











సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటిషీయన్లు. రోజ్మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.

**1 / 5**

రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.

**2 / 5**

ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.

**3 / 5**

ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది.

4 / 5

రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది

## థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!

థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది.. థైరాయిడ్.. ఇదొక ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. సకాలంలో గుర్తిస్తే వైద్యపరంగా చికిత్స చేయవచ్చు. కానీ ఆలసత్వం చేస్తే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

### థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?

**సాల్టెడ్ నట్స్ :** బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

**కాల్చిన చేపలు :** చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

**పాల ఉత్పత్తులు :**పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

**గుడ్లు :** గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.


**క్యాబేజీ, బ్రోకలీ** బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**పండ్లు :** థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం.

# నల్లజర్లలో నూతన శకం ప్రారంభం

# ఆదర్శంగా మారుతోన్న శ్రీ చైతన్య విద్యా సంస్థ








నల్లజర్ల జూన్ 3 మనం న్యూస్ : విద్యకు కొత్త దిశను సూచిస్తూ, నల్లజర్లలో 2024-25 విద్యాసంవత్సరం లో ప్రారంభమైన శ్రీ చైతన్య విద్యా సంస్థ మొదటి సంవత్సరంలోనే విద్యా రంగంలో తనదైన ముద్ర వేసిందని,నల్లజర్ల పరిసర ప్రాంతంలోని విద్యార్థులకు వెలుగుల బాటగా మారుతోంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు.సంస్థ మొదటినుంచి క్రమశిక్షణతో కూడిన సమగ్ర విద్యా విధానాన్ని అమలు చేస్తోంది.విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అభ్యసనశైలిలో సరికొత్త మార్గాలను అనుసరిస్తోంది.నల్లజర్ల శ్రీ చైతన్య విద్యాసంస్థ విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని, విద్యను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అందిస్తున్నది. ఇక్కడ ప్రతి సబ్జెక్ట్‌కు ప్రత్యేకంగా నిపుణులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నియమించబడ్డారు. ఇది విద్యార్థుల ప్రగతికి మేలు చేసేందుకు సహాయపడుతుంది.శాస్త్రవేత్తల దృష్టితో బోధించే సైన్స్ ఉపాధ్యాయులు, లాజిక్‌తో నడిపించే గణిత అధ్యాపకులు, భాషా నైపుణ్యంలో ప్రావీణ్యం కలిగిన టీచర్లు... ఇలా ప్రతీ విషయంలోనూ నిపుణులైన టీం విద్యార్థుల విజయానికి పునాదులు వేసేలా శ్రమిస్తోంది. ఈ టెక్నో విద్యావిధానం ద్వారా విద్యార్థులు ఎక్కడా సందేహపడకుండా, పూర్తి నమ్మకంతో ముందుకు సాగుతారు. నూతన శిక్షణా పద్ధతులు, టెక్నాలజీ వినియోగం, మరియు వ్యక్తిగత దృష్టితో విద్య నింపే శ్రీ చైతన్య నల్లజర్ల కేంద్రం, విద్యా రంగంలో మేటిగా నిలుస్తోంది.

నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించిన నల్లజర్ల శ్రీ చైతన్య విద్యాసంస్థ,ఈ భాషను విద్యార్థులకు స్పష్టంగా, నైపుణ్యంతో నేర్పే విధానాన్ని అవలంబిస్తోంది. ప్రాథమిక స్థాయినుండి ప్రోత్సహించబడే స్పోకెన్ ఇంగ్లిష్ కార్యక్రమాలు, రోజువారీ సంభాషణల అభ్యాసం, కృత్రిమ పరిస్థితుల్లో రోల్ ప్లే, డిబేట్స్, గ్రూప్ డిస్కషన్స్ వంటివి ఈ పాఠశాలలో ప్రత్యేకతగా అనిపిస్తుందని పలువురు తల్లిదండ్రులు తెలిపారు.ప్రతి తరగతిలోనూ ఆంగ్ల భాషే మాధ్యమంగా ఉపాధ్యాయులు బోధన సాగించడం వల్ల విద్యార్థులకు భాషపై అవగాహన పెరిగి, ఆత్మవిశ్వాసంతో మాట్లాడగలిగే స్థాయికి చేరుతున్నారు. అక్షర విజ్ఞానంతో పాటు వ్యక్తిత్వ వికాసానికీ శ్రీ చైతన్య ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంది.ఈ విధంగా ఆంగ్ల భాషను జీవన పాఠశాలగా మార్చిన నల్లజర్ల శ్రీ చైతన్య విద్యాసంస్థ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గ్లోబల్ స్టాండర్డ్‌కి అనుగుణంగా విద్యను అందజేస్తోంది. భవిష్యత్ నాయకుల కోసం ఇక్కడే మొదలవుతోంది విజయ ప్రయాణం అని అనడంలో అతిశయోక్తి లేదు.

క్రమశిక్షణతో కూడిన విద్యావిధానం – నల్లజర్ల శ్రీ చైతన్యలో మానవతా విలువలతో విద్యా పరిపక్వత.

విద్య అనేది కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాదు – అది నైతిక విలువలు, క్రమశిక్షణ, సమయపాలన, మరియు బాధ్యతను నేర్పే పరిపూర్ణ ప్రక్రియ. ఈ విషయాన్ని గట్టిగా నమ్మే నల్లజర్ల శ్రీ చైతన్య పాఠశాల, విద్యార్థులలో క్రమశిక్షణను బాల్యాన్నుంచే అలవాటు చేస్తూ, భవిష్యత్తుకు బలమైన మౌలికవిపునాది వేస్తోంది.ప్రతిరోజూ సకాలంలో తరగతులు, విద్యార్థుల నడవడికపై నిరంతర పర్యవేక్షణ, శుభ్రత, దుస్తుల నిబంధనలు, సమయపాలన వంటి అంశాలలో సుదీర్ఘ శిక్షణను అందిస్తోంది. అంతేకాక, తరగతులలో నిబంధనలు పాటించడం ద్వారా విద్యార్థులు స్వయంగా నైతిక బాధ్యతను అవలంబించేందుకు ప్రేరేపించబడుతున్నారు.ఈ క్రమశిక్షణాత్మక విధానం వలన విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి మార్గం సుగమమవుతోంది. చదువులో కాక, జీవితంలో కూడా విజయాన్ని సాధించేందుకు అవశ్యకమైన నైపుణ్యాలను శ్రీ చైతన్య విద్యాసంస్థ సమర్థవంతంగా అందిస్తోంది.

వెనుకబడిన విద్యార్థులను వెలుగులోకి తీసుకువచ్చే ప్రత్యేక ప్రోగ్రాం.



నేటి విద్యారంగంలో ప్రతిభ గల విద్యార్థుల కంటే వెనుకబడినవారిని ముందుకు తీసుకురావడం ఎంతో ముఖ్యమైన సవాలుగా మారింది. ఈ సవాలను స్వీకరించి, ప్రతి ఒక్క విద్యార్థి విజయవంతం కావాలన్న సంకల్పంతో నల్లజర్ల శ్రీ చైతన్య విద్యాసంస్థ ప్రారంభించిన వినూత్న ఆలోచనే ప్రోగ్రసివ్ లెర్నర్స్ ప్రోగ్రామ్(పి.ఎల్.పీ).

ఈ కార్యక్రమం లక్ష్యం ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వ్యక్తిగత శైలి ప్రకారం విద్య అందించటం. విద్యార్థుల వ్యక్తిగత బలహీనతలు, అర్థనశక్తిలో గల సామర్థ్యంపై ప్రత్యేకంగా దృష్టిసారించి, మెల్లగా, మెరుగ్గా అభివృద్ధి చెందేలా చేయడమే ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశం.విధానం:

1. బేస్‌లైన్ అసెస్మెంట్ ద్వారా విద్యార్థుల ప్రస్తుత స్థాయిని గుర్తించడం.
2. సబ్జెక్ట్ వారీగా రీమెడియల్ సెషన్లు,గణితం, సైన్స్, ఆంగ్లం లో ప్రత్యేకంగా శిక్షణ.
3. పర్సనలైజ్డ్ వర్క్‌షీట్లు, డైలీ ప్రాక్టీస్ టెస్టులు.
4. మెంటార్‌షిప్ – ఒక ఉపాధ్యాయుడి దత్తత విద్యార్థుల విధానంతో వ్యక్తిగత శ్రద్ధ.
5. వీక్లీ ప్రోగ్రెస్ ట్రాకింగ్, తల్లిదండ్రులతో సమీక్ష సమావేశాలు.

ఫలితాలు:

ఈ విద్యా విధానం ద్వారా గత కొద్ది నెలలలో పలువురు విద్యార్థులు చదువులో ఉన్న సమస్యలు అధిగమించి మెరిసిపోతున్నారు. అభద్రత భావంతో గడిపే విద్యార్థుల్లో ఇప్పుడు ఆత్మవిశ్వాసం పెరిగింది. వారిలో సరికొత్త ఉత్సాహం, అభ్యాస పట్ల ఆసక్తి కనిపిస్తుంది. ఇది కేవలం విద్యలో మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసంలో కూడా పెద్ద మార్పును తీసుకొచ్చింది.

అభిప్రాయాలు:

"విద్య అందరికీ సర్వసాధారణం కావాలి. వెనుకబడినవారు తమ శైలిలో ఎదగాల్సిన అవకాశాన్ని కల్పించటమే ప్రగతిశీల విద్యామార్గం. మేము విద్యార్థుల స్వంత దూకుడు పెంపొందించేలా ప్రోత్సహిస్తున్నాం." అని శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ తెలిపారు.నల్లజర్ల శ్రీ చైతన్య లో ఈ టెక్నో కరిక్యులమ్ పాఠశాల విద్యకు కొత్త దిక్సూచి కావడమే కాక, ప్రతి విద్యార్థికి వెలుగునిచ్చే ప్రయత్నంగా నిలుస్తోంది. ఇది ఇతర విద్యాసంస్థలకు కూడా ఆదర్శంగా నిలుస్తోంది.

పోటీ పరీక్షల్లో తొలి అడుగే ఘనవిజయం – నల్లజర్ల శ్రీ చైతన్యకు జాతీయ స్థాయిలో పతాక ఫలితాలు.







నవీనతతో కూడిన విద్యా విధానాన్ని అవలంబిస్తూ, పోటీ పరీక్షలలో విద్యార్థులను విజయపథంలో నడిపించేందుకు నల్లజర్ల శ్రీ చైతన్య పాఠశాల ఈ ఏడాది ప్రత్యేక శిక్షణను ప్రారంభించింది. ఇదే మొదటి సంవత్సరం అయినా, విద్యార్థులు చూపించిన ప్రతిభ రాష్ట్రీయ స్థాయిలో శబ్దం చేయించింది.జాతీయ స్థాయి ఐ.ఎన్. టి.ఎస్.ఓ.ఇండియన్ నేషనల్ టేలాంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షల్లో 3వ తరగతికి చెందిన దర్శిన్, తన ప్రతిభతో లెనోవ టాబ్ గెలుచుకుని పాఠశాల కీర్తిని ఎత్తిచూపాడు. ఇది కేవలం వ్యక్తిగత విజయం కాదు %-% పాఠశాలలోని సమగ్ర శిక్షణా విధానానికి అద్దం పట్టే ఘనత. అంతేకాక, ఈ పోటీలో పాల్గొన్న 80 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో ప్రతిభ కనబరచి స్మార్ట్ వాచీలు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, జామెట్రీ బాక్సులు తదితర బహుమతులను గెలుచుకున్నారు. ఇది పాఠశాల స్థాయిలో సాంప్రదాయ విద్యకు తోడుగా పోటీ ప్రపంచంలోనూ అడుగులు వేయించిన మంచి విద్యావిధానం అని తెలపడానికి చక్కటి ఉదాహరణ.

**శిక్షణా విధానం ప్రత్యేకతలు:**

వారాంతాల్లో ప్రత్యేక ఒలింపియాడ్ తరగతులు.కాన్సెప్ట్ క్లారిటీపై దృష్టి

జాతీయ మరియు అంతర్జాతీయ పరీక్షలపై అవగాహన కలిగి ఉంటారు. "పోటీ పరీక్షలు మన విద్యార్థుల ప్రతిభను ప్రపంచానికి చూపించే వేదిక. తొలి ఏడాదిలోనే మా పిల్లలు ఇంతటి ఘన విజయం సాధించటం గర్వంగా ఉందని విజేతల తల్లిదండ్రులంటున్నారు. ఈ విధంగా నల్లజర్ల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు, పోటీ ప్రపంచంలోనూ ప్రతిభ చూపగలరని నిరూపించారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమే – భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకునే దిశగా పాఠశాల అడుగులు వేస్తోంది.పాఠశాల ప్రారంభించిన కొద్ది నెలల్లోనే విద్యార్థులు పలు ప్రావీణ్య పరీక్షలలో మెరిసి, తమ ప్రతిభను చాటారు. ఇది సంస్థకు మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాలకు గర్వకారణంగా మారింది.

**విద్యకు శ్రేయస్సుతో కూడిన వేదిక – నల్లజర్ల శ్రీ చైతన్య**

ప్రపంచ స్థాయి విద్యను గ్రామీణ ప్రాంతానికి అందించాలనే లక్ష్యంతో నల్లజర్ల శ్రీ చైతన్య పాఠశాల ఏర్పాటు చేసినది. ఇక్కడ విద్యార్థులకు కేవలం పాఠ్యబోధనే కాదు, వారిని శారీరక, మానసిక, నైతికంగా వికసించేలా చేయడమే ప్రధాన ధ్యేయం. ఆహ్లాదకరమైన వాతావరణం – పచ్చని పరిసరాలు, శుభ్రతతో నిండిన వాతావరణం విద్యార్థుల అభ్యాసానికి ఎంతో అనుకూలంగా ఉంది. ఇక్కడ ప్రతి రోజూ పిల్లలు ప్రశాంతమైన మానసిక స్థితిలో విద్యను ఆస్వాదిస్తారు.

**హైజనిక్ పాఠశాల భవనం**

తరగతి గదులు విశాలంగా, వెలుతురు, గాలి సరిపడి ఉండేలా రూపొందించబడి, ప్రతిరోజూ శుభ్రపరచబడుతున్నాయి. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మంచి తాగునీరు, శుభ్రమైన మరుగుదొడ్లు, సేఫ్టీ ప్రమాణాలతో అన్ని ప్రభుత్వ అనుమతులతో కూడిన ఏర్పాట్లు అందుబాటులో ఉన్నాయి.

**క్రీడా స్థలం – శారీరక వికాసానికి మద్దతు**

పాఠశాల ఆవరణంలో ప్రత్యేక క్రీడామైదానాలు ఏర్పాటు చేయబడ్డాయి. విద్యార్థుల శారీరక దృఢత్వానికి, టీమ్ స్పిరిట్‌కు ఇది చాలా ఉపయోగపడుతోంది. క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్, యోగా వంటి కార్యక్రమాలు వారాంతాల్లో జరుగుతున్నాయి.

**అత్యాధునిక కంప్యూటర్,సైన్స్,మాథ్స్ లాబ్స్**

నల్లజర్లలోని శ్రీ చైతన్య విద్యాసంస్థ విద్యార్థుల భవిష్యత్ విద్యకు ఉపకరించేలా అత్యాధునిక విద్యా పద్ధతులను అమలు చేస్తోంది. ఇక్కడ ఏర్పాటు చేసిన సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత కంప్యూటర్, సైన్స్ మరియు మాథమేటిక్స్ ల్యాబ్‌లు విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహనను పెంపొందించడంతో పాటు ఆచరణాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ఎంతో దోహదపడుతున్నాయి. నూతన విద్యా విధానాలతో విలువైన శిక్షణతో నల్లజర్ల శ్రీ చైతన్య విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తుకు బలం కలిగిస్తోంది.

కరాటే యోగ లో శిక్షణ

నల్లజర్ల శ్రీ చైతన్య విద్యాసంస్థలో విద్యతో పాటు శారీరక, మానసిక అభివృద్ధికి కూడా ప్రాధాన్యతనిస్తోంది. ఇందులో భాగంగా విద్యార్థులకు కరాటే మరియు యోగా వంటి శారీరక శిక్షణలు అందించబడుతున్నాయి. కరాటే ద్వారా విద్యార్థులకు రక్షణ కళలను నేర్చుకుంటూ ధైర్యాన్ని పెంపొందించుకుంటున్నారు. యోగా వల్ల మానసిక శాంతి, ఏకాగ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతోంది.

నల్లజర్ల శ్రీ చైతన్య విద్యాసంస్థలో విద్యార్థుల ఆరోగ్యాన్ని కీలకంగా భావించి, సమతుల్యమైన ఆహారపు అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టబడుతోంది. నిష్ణాతులైన వైద్యుల సమక్షంలో పౌష్టికాహారం, శరీర ఆరోగ్యంపై నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సరైన ఆహార నియమాలు, ఆరోగ్యకర జీవనశైలి పట్ల జాగ్రత్తలు అలవర్చుకుంటున్నారు. విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతోంది.







హాస్పిటాలిటీ – ఇంటి లాగానే సంరక్షణ

విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల వ్యవహారం, అక్కచెల్లెల్లా, అన్నదమ్ముల్లా ఉంటుంది.వారి అవసరాలపై సున్నితంగా స్పందించడంలో, ప్రేమతో మిళితమైన క్రమశిక్షణలో ఈ పాఠశాల ప్రత్యేకత.ఈ సమగ్ర వాతావరణం విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, ఆచరణాత్మక ఆలోచన, మరియు ఉజ్వల భవిష్యత్తు దిశగా దృఢంగా ముందుకెళ్లే తత్వంను పెంపొందిస్తోంది.ఈ విద్యా సంస్థ విజయవంతంగా కొనసాగుతూ, స్థానికంగా ఉన్న ఇతర విద్యా సంస్థలకు ప్రేరణగా నిలుస్తోంది. వచ్చే రోజుల్లో మరింత మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.